ఆంధ్ర సచిత్ర వారపత్రిక చందా వివరాలు

	ఏజంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
సంవత్సరం చందా	26–00	31–20
అర్ధ సంవత్సరం	13–00	15–60
విడిగా నమూనాలు	6–50	7–80

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక చందా వివరాలు
విజయవాడ ఎడిషన్ మాత్రం
(ఆదివారపు సంచికతో సహా)

	ఏజంటుద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సర చందా	64–50	73–00
అర్ధ సంవత్సరం	32–25	36–50
3 నెలల చందా	16–50	18–25
నెల చందా	5–50	6–25

ఉదయం *** విజయవాడ మంగళవారం 16–5–1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 45 6 పుటలు వెల 16 పైసలు కిలోమీటరు దూరానికి 2 పైసలు మొత్తం 18 పైసలు

పురపాలక సంఘాల ఎన్నికలు సెప్టెంబర్ వరకు వాయిదా పడే సూచన

రాష్ట్రనాయకుల కొత్తయోచన: జూన్‌లో ఎన్నికలకు ఛైర్మన్‌ల వ్యతిరేకత

శాసన మండలి ఎన్నికలవల్ల పార్టీ దృష్టిని కేంద్రీకరించడం సాధ్యంకాదని నాయకుల భావం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 15:

రాష్ట్రంలో 63 పురపాలక సంఘాలకు వచ్చే నెలలో జరగవలసిన ఎన్నికలు సెప్టెంబరు వరకు వాయిదాపడగల అవకాశం ఉన్నట్లు నేడిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

రాష్ట్రంలో ఉన్న 82 పురపాలక సంఘాలలోను 63 సంఘాలకు జూన్‌లో ఎన్నికలు జరిపి, నూతన సంఘాలు పురపాలనాధికారం చేపట్టాలని ప్రభుత్వం యిటీవల నిర్ణయించిన విషయం తెలిసినదే. ఈ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రభుత్వ ప్రకటన నేడో, రేపో వెలువడ వలసి కూడా ఉన్నది.

అయితే అధిక సంఖ్యాక పురపాలక సంఘాల అధ్యక్షులు జూన్‌లోనే ఎన్నికలు జరపడానికి గట్టిగా వ్యతిరేకత తెలియ జేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ మేరకు వారు ముఖ్యమంత్రికి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి విజ్ఞప్తులు సమర్పించడం కూడా జరిగింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న సంఘాల పదవీకాలం వచ్చే సంవత్సరం సెప్టెంబరువరకు ఉన్నప్పుడు, కొన్ని సంస్థలలో ముందుగానే వాటిని తొలగించి ఎన్నికలు జరపడం, మరికొన్నిటిలో వచ్చే మార్చి ప్రాంతంలో ఎన్నికలు జరుపడం సబబుగాదని, అన్ని సంఘాలు వాటి పదవీకాలం పూర్తయే వరకు అధికారంలో ఉండనివ్వాలని కొంతమంది పురపాలకసంఘాల అధ్యక్షులు అభిప్రాయ పడు తున్నారు. అదీగాక, జూన్‌మాసంలో వర్షాలు ప్రారంభం అవుతాయనీ, అప్పుడు ఎన్నికలు జరుపడం కష్టం అవుతుందనే ఆందోళన కూడా వారు యీ సందర్భంలో ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ఇందుకు తోడుగా, పురపాలక సంఘాలలో వార్డుల పునర్విభజన కార్యక్రమం ఇప్పటికే పూర్తయినందువలన క్రొత్త వార్డుల తీరును అవగాహన చేసుకుని వ్యవహరించి ఎలిసి పుటుందని, అందువల్ల ఒక నెల రోజులలో ఎన్నికలు జరుపవలసిన అవసరం కాదని కూడా వారు వాదిస్తున్నారు.

ఎన్నికలను వాయిదా వేయాలనే అభిప్రాయంతో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు కూడా ఏకీభవిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ వాదానికి పురపాలక సంఘాల అధ్యక్షులు చూపే పై కారణాలు ఎలా ఉన్నప్పటికీ, జూన్‌మాసంలోనే శాసన సభ సమావేశాలు ప్రారంభం అవుతాయనీ, అంతేగాకుండా అదే మాసంలో శాసన మండలికి ఎన్నికలు కూడా జరుగబోతున్నవి దృష్ట్యా పురపాలక సంఘాల ఎన్నికలు కూడా అదే నెలలో పెట్టుకుంటే ఆ ఎన్నికలపై పార్టీ కేంద్రీకరణకు సాధ్యం గాక, విజయావకాశాలు దెబ్బతిన్నగలవనే భావం ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులలో ఏర్పడినట్లు చెబుతున్నారు. అందువల్ల ఈ ఎన్నికలను వాయిదా వేయకతప్పదని వారు నిశ్చితాభిప్రాయంలో ఉన్నట్లు తెలుస్తున్నది.

ఈ కారణాల దృష్ట్యా ఎన్నికల వాయిదా ఏర్పాటుగావింపవలసినట్లయితే ఆ వాయిదా తాత్కాలికమైనదే కావడం కంటే, ప్రస్తుత సంఘాల గడువుకాలం పూర్తయినప్పుడే ఎన్నికలు జరుపుకోవడం ఉత్తమమనే విషయం కూడా రాష్ట్ర కాంగ్రెసు నాయకత్వం ఆలోచనలో లేకపోలేదు.

ఈ విషయంపై నేటి సాయంత్రం ఇక్కడ సమావేశం అవుతున్న ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం ఒక నిర్ణయం తీసుకునే వచ్చు. ఇందు గురించి రేపు సాయంకాలం ఇక్కడ జరుగు తున్న ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాధ్యక్షుల సమావేశంలో కూడా చర్చ జరుగుతుంది.

కాలం మారింది: తారుమారయిన ఆచారం

పూనా, మే 15: సోదరుని ముంజేతికి రాఖీ సోదరి కట్టే ఆచారం కాలాన్ననుసరించి మారాలా అన్న ప్రశ్నను కేంద్ర సమాచార మంత్రి డాక్టర్ వసంతరావ్ పాటిల్ లేవనెత్తారు.

మరాఠీ మాసపత్రిక "స్త్రీ" ఆదివారం నందలవ వంటిక విడుదల సందర్భంగా ఏర్పాటయిన సభలో ఆమె ప్రసంగించారు.

తమను కాపాడ వలసిందిగా సోదరులను సోదరులు కోరడంతో ఈ సాంప్రదాయం ప్రారంభమైంది. సోదరులు బలవంతులని నాడు భావించడం జరిగింది.

కాలం మారింది. తమను రక్షించవలసినదిగా కోరుతూ అనేక మంది పురుషుల రాఖీలు పుచ్చుకుని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ వద్దకు వస్తున్నారు. పురుషులకు రక్షణ యిచ్చేటంత పటిష్టంగా స్త్రీలు తయారయారన్నది పై అంశం విదితం చేస్తున్నదని ఆమె సభ్యులనుద్దేశించి మధ్య పేర్కొన్నారు.

అన్ని రకాల టీచర్లకు సమానఉద్యోగపరిస్థితులు

రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ రజతోత్సవసభలో శ్రీ తోటరామస్వామి సూచన

విజయవాడ, మే 15: ఉపాధ్యాయుల సమస్యలను ఇతర ఉద్యోగుల సమస్యలతో ముడిపెట్టకుండా పరిష్కరించాలి. ఉపాధ్యాయులందరికీ వారు ప్రయివేట్ రంగంలో వారైనా, ప్రభుత్వ రంగంలో వారైనా జిల్లా పరిషత్తు, మునిసిపల్ పాలన క్రింద ఉన్నవారైనా ఒకే రకమైన ఉద్యోగ పరిస్థితులు రూపొందించడంలో అని ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయుల ఫెడరేషన్ రజతోత్సవ సభలకు అధ్యక్షత వహిస్తూ శాసనమండలి అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి చేటి ఉదయం ఇక్కడ ఉద్ఘాటించారు.

ఉపాధ్యాయులంతా సంఘటితమై ఒక ప్రక్క కర్తవ్యనిరతితో దేశానికి అంకితమై ఉండి, రెండో వంక వారి సమస్యలను కూలంకషంగా చర్చించి విద్యార్థులకు రూపొందించడం (ఉద్యమంగా పాగినట్లయితే ప్రభుత్వం కూడా వారి ఒత్తిడికి లొంగి వారి సమస్యలను పరిష్కరించగలదన్న విశ్వాసాన్ని శ్రీ రామస్వామి వ్యక్తం చేశారు.

స్థానిక మాంటిస్సోరీ స్కూలు భవనములో ఉరుగుతున్న రజతోత్సవ సభలకు ప్రారంభోపన్యాసం చేస్తూ ఏం. ఎల్. ఏ. శ్రీ వి. పి. రామచారి గత 25 సంవత్సరాల ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రను ప్రస్తావించి దేశాభివృద్ధిలో వర్తించే ఒక జాతీయ ఉద్యోగంగా అధ్యాపకులు రూపొందవలసిన ఆవశ్యకతను వివరించారు.

20 జిల్లాలకు పైబడి దేశంలో అధ్యాపకులు ఉన్నారు. వీరంతా సంఘటితమై, వీరికి తత్వాలను విడనాడితే తప్ప దేశంలో సమగ్రమైన జాతీయ విధానం అనేది ఎన్నటికీ రూపొందదు అని సూచిస్తూ శ్రీ రాఘవాచారి, రాష్ట్రంలోనున్న యూనియన్‌లలో గల లోపాలను, అభిప్రాయ భేదాలను వివరించారు. సంస్కరణ ఉద్యమ రూపంగా, కర్తవ్య నిర్వహణ ధర్మనిరతి రూపంగా ఈ రెండు విధానాలు అయితే తప్ప ఉపాధ్యాయుని ఆర్థిక, సామాజిక, సాంఘిక స్థితిగతులు మారవని ఆయన పేర్కొన్నారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు శ్రీ రాట్రగడ్డ శ్రీనివాసరావు తమ స్వాగతోపన్యాసంలో విద్యా సమస్యల విషయంలో ఈనాడు ప్రభుత్వము యొక్క విఫలత సుస్పష్టం. చిన్న దృష్టిలో ఉంచుకొని విద్యారంగాన్ని నేడు సుస్థిరమైన పునాదిపై పటిష్టరూపం చేయవలసి ఉన్నది. ఉపాధ్యాయులు తమ సమస్యలను విద్యార్థుల సమస్యలను కూడా సమగ్రంగా చర్చించి పరిష్కారాలు శోధించాలి అని పేర్కొన్నారు.

శాసన మండలి అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి తమ అధ్యక్షోపన్యాసం కొనసాగిస్తూ యింకా యిలా అన్నారు: ఉపాధ్యాయులంటే నాకు మిక్కిలి గౌరవం. ఏ మంత్రిపదవిలో అయినా నాకే ఉపాధ్యాయుల సమస్యలను పిన్నిరించి తీరు. నేను మొదట్నుంచీ వీరి సమస్యలను, యితర ఉద్యోగుల సమస్యలతో ముడిపెట్టి గాక విడిగా పరిష్కరించమని సూచిస్తూనే వున్నాను. అన్ని వర్గాల వారిని ఒకే "సర్వీసు"లోకి తీసుకురావటం బాగుంటుంది. దీనితో ఐకమత్యం పుండాలి. రాజకీయాలకు అతీతంగా వుండాలి. రాజకీయ పక్షాలకు సహకారాలకు ఉపాధ్యాయులు ఎంతమాత్రం

(మిగతా 4 వ పేజీలో)

శాసనమండలి ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక

ముఖ్యమంత్రికి, పి.సి.సి. అధ్యక్షునికి అధికారం ఇస్తూ రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల సంఘం తీర్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 15: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం నేడు ఇక్కడ సమావేశమై శాసనమండలికి జరిగే ద్వైవార్షిక ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించే అధికారాన్ని ముఖ్యమంత్రికి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునికి ఇస్తూ తీర్మానించారు.

ఎన్నికల సంఘం సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షత వహించారు. సమావేశానంతరం శ్రీ ఇస్మాయిల్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తాము, ముఖ్యమంత్రి అభ్యర్థుల జాబితాను తయారు చేసి కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం పొందడానికి రేపు బయలుదేరి ఢిల్లీ వెడుతున్నామని చెప్పారు.

1971 మధ్యంతర ఎన్నికలలోను, 1972 శాసనసభ ఎన్నికలలోను పోటీపోయిన వారికి శాసనమండలి అభ్యర్థిత్వము ఇవ్వరాదని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు శ్రీ ఇస్మాయిల్ చెప్పారు.

రెండు పర్యాయాలు కాంగ్రెస్ తరపున మండలిలో సభ్యులుగా వున్నవారికి కూడా తిరిగి అభ్యర్థిత్వం ఇవ్వరాదని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కృతులు

మిగతా 3 వ పేజీలో

లోక్‌సభలో తీవ్ర గందరగోళం

అరగంటసేపు కార్యక్రమానికి అంతరాయం: రైల్వేమంత్రిపై సభ్యుల తీవ్ర ఆరోపణలు

న్యూఢిల్లీ, మే 15: నేడు లోక్‌సభలో గందరగోళం ఫలితంగా సుమారు అరగంటసేపు సభాకార్యక్రమం నిలిచిపోయింది. ఫైనాన్స్ బిల్లును ప్రతిపాదిస్తూ శ్రీ వై. బి. చవాన్ చేసిన ప్రసంగం ఈ గందరగోళంలో వినిపించ లేదు.

రైల్వేమంత్రి దాన్ఘాపుభంగంచేసినట్లు ఎత్తిన ఆరోపణపై, విపక్ష శ్రీహనుమంతయ్య గృహానికి వెళ్ళిన సభ్యులు పాల్గొన్న "ఆపరేషన్" పైన ఈ మధ్యాహ్నం సభలో ఆందోళన జరిగింది.

రైల్వేబోర్డుపై ఫిర్యాదు చేయబడి, రైల్వేమంత్రిచే ఉపసంహరించబడిన ప్రాజెక్ట్ అలాట్మెంట్ కోసం బరువుని రైల్వే బంక్షను కార్మికులు ప్రారంభించిన సమ్మెను బంగ్లాదేశ్ పోరాటం సమయంలో విరమించిన సంగతిని కమ్యూనిస్టు సభ్యులు ప్రస్తావించారు.

శ్రీ భోగేంద్రరూ మాట్లాడుతూ సమ్మెలో పాల్గొనిన వారినెవరినీ బాధించడం జరగదని కార్మికులకు అప్పుడు హామీ యిచ్చారనీ కాని ఈ వాగ్దానానికి వ్యతిరేకంగా అనేకమంది కార్మికులను సస్పెండు చేశారనీ, వారికుటుంబాలు దీనావస్థలో ఉన్నాయనీ, కార్మికులు నిరాహారదీక్ష సాగించారనీఅన్నారు.

బాధితులమని కార్మికులకు హామీ యిచ్చినట్లు కార్మికమంత్రి అంగీకరించారనీ, కాని రైల్వేమంత్రి తీసుకునే వైఖరి కారణంగా ఆయన (కార్మికమంత్రి) నిస్సహాయతను వ్యక్తం చేశారనీ శ్రీ రూ అన్నారు.

ఒక మంత్రి యిచ్చిన హామీని మరో మంత్రి తోసివేయడానికి దేశంలో రెండు ప్రభుత్వాలున్నాయేమో సభవారికి తెలియ జేయవలసిందిగా ప్రధానమంత్రిని శ్రీ రూ కోరారు.

డాకాకు శ్రీ ధర్ ఆగమనం

ఢాకా, మే 15: భారత విదేశ వ్యవహారాల విధాన నిర్ణాయక సంఘం అధ్యక్షులు శ్రీ డి. పి. ధర్ నేటి ఉదయం కలకత్తా నుండి ఇక్కడకు వచ్చారు.

ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్‌ను నేడు ఆయన కలుసుకుంటారు.

ఆయన రెండు రోజులపాటు ఉంటారు. విదేశాంగ మంత్రి శ్రీ అబ్దుల్ సమద్‌తో చర్చలు జరుపగలరని భావిస్తున్నారు కూడా.

విమానాశ్రయంలో భారత హైకమిషనర్ శ్రీ సుబమల్‌దుత్తా, బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ అధికారులు శ్రీ ధర్‌కు స్వాగతం చెప్పారు.

మాగాణిపై గరిష్ఠ పరిమితి 18 ఎకరాలుగా ఉండే అవకాశం

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 15: కమతాల గరిష్ఠ పరిమితిపై కొన్ని వర్గాల రైతులలో ఆసక్తి రంగా భీతావహాన్ని పుష్టిస్తున్నాయని మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు మాగాణికి గరిష్ఠ పరిమితి 18 ఎకరాలుగా ఉండగలదని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మహ్మద్ ఇస్మాయిల్ పేర్కొన్నారు.

భూసంస్కరణల మూలంగా మనరాష్ట్రంలో సుమారు అయిదువేల మంది సన్నకారులు అగలరని శ్రీ ఇస్మాయిల్ నేటి సాయంత్రం ఇక్కడ గాంధీభవన్‌లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలియ జేశారు.

భూపరిమితులలో పాటుగా పట్టణ ఆస్తులకు కూడా ఒకే పర్యాయము పరిమితి విధించాలని తాము, ముఖ్యమంత్రి కృత నిశ్చయంతో ఉన్నట్లు శ్రీ ఇస్మాయిల్ చెప్పారు.

కాంగ్రెసు పార్టీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడము ప్రధాన కర్తవ్యము అని ఆయన అన్నారు.

నిక్సన్ రష్యా యాత్ర

అనుకున్నవిధంగా సాగే అవకాశం

మాస్కో, మే 15: వియత్నాం సంక్షోభం వల్ల అనిశ్చిత పరిస్థితులు ఉన్నప్పటికీ వచ్చే వారం అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్ మాస్కో యాత్ర సాగుతుందని రష్యా నేడు ప్రజలకు తెలియ జేసింది.

ప్రావ్దాలో న్యూయార్క్ నుండి వచ్చిన వార్తను ప్రకటించడం ద్వారా పై అంశాన్ని వివరించింది. అనుకున్న విధంగా పర్యటనకు సన్నాహాలు జరుగుతున్నాయని అమెరికా విదేశాంగ మంత్రి చెప్పినట్లు ఆ వార్త పేర్కొన్నది. ప్రావ్దా పత్రిక విదేశ వార్తలు ప్రచురించే పేజీలో ఈ వార్తను ప్రచురించారు. రష్యాకు సంబంధించినంత వరకు పర్యటన సాగనున్నట్లుగానే భావిస్తున్నారు.

వియత్నాం సంక్షోభానికి సంబంధించి రష్యావారు సహనాన్ని నిగ్రహాన్ని ప్రదర్శిస్తున్నారని పశ్చిమ రాజ్యాలవారు భావిస్తున్నారు. పర్యటన సందర్భంగా వాతావరణాన్ని కలుషితం చేయకుండా ఉండడానికి రష్యా ఆత్రుతను యిది సూచిస్తున్నదని వారు భావిస్తున్నారు.

అమెరికా అధ్యక్ష పదవికి డెమొక్రాటిక్ అభ్యర్థిగా పోటీ చేయదలచిన సెనెటర్ మాక్ గోవరన్ రష్యా నిగ్రహవైఖరిని ప్రశంసించారని ప్రావ్దా ప్రచురించింది. యుద్ధాన్ని విస్తరించే అమెరికా కొత్త చర్యను ఆయన ఖండించారు కూడా.

శ్రీ ఉండవల్లి సత్యనారాయణమూర్తి

కాంగ్రెసు నుంచి బహిష్కరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 15: శాసనమండలి సభ్యుడు తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ వుండవల్లి సత్యనారాయణమూర్తి (రాయవరం మున్సిఫ్) ని కాంగ్రెసు పార్టీ బహిష్కరించినట్లు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ఇస్మాయిల్ నేడు ప్రకటించారు.

శాసనసభ ఎన్నికలలో రాజ్యసభ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పని చేసినందుకుగాను శ్రీ సత్యనారాయణమూర్తిపై ఈ చర్య తీసుకున్నట్లు శ్రీ ఇస్మాయిల్ తెలియజేశారు.

పాక్ అతిక్రమణలకు సమర్థంగా ప్రతిఘటన

సరిహద్దు రక్షణ దళాలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్టు రాజ్యసభలో రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 15: పాకిస్తాన్ జరిపే యుద్ధవిరమణ ఉల్లంఘనలను సమర్థంగా ఎదుర్కొనవలసిందిగా సరిహద్దులోని భారత సైనిక దళాలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని రక్షణమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

పాకిస్తాన్ ఇటీవల జరిపిన యుద్ధ విరమణ ఉల్లంఘనలను గురించి స్థానిక సైన్యాధికారుల సమావేశంలో చర్చించడం జరుగుతుందని శ్రీ జగ్జీవన్‌రామ్ అన్నారు.

తన మంత్రిత్వ శాఖ పద్దుల పై రక్షణ మంత్రి సమాధానమిస్తూ, ఉభయ దేశాల మధ్య నెలకొన్నవివాదాలను ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. ఏ అంశం పైనా మూడవ పక్షం జోక్యానికి అవకాశమివ్వడం జరగదన్నారు.

త్రిపుర రంగంలో రెండు వైపుల మధ్య ఇటీవల పాకిస్తాన్ జరిపిన యుద్ధ విరమణ ఉల్లంఘనలలో జాగ్రత్త ఇంకేనా చొక్కించుకొన్నదేనని ఆయన ప్రకటించారు.

పంజాబ్‌లోని ఆర్‌ఎస్ రంగంలో పాకిస్తాన్ యుద్ధ విరమణను ఉల్లంఘించి, కాల్పులు జరిపించిన విషయాన్ని ఆయన ఖండించారు.

వ్యవసాయ భూములకు నివేశన స్థలాలు

కేంద్రమంత్రి గుజ్రాల్ ప్రకటన

కొలంబో, మే 15: దేశంలో గ్రామీణ ప్రాంతాలలో భూమి లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి ఎంత మేరకు ఆర్థిక సహాయం అవసరమవుతుందో అన్న విషయం ఇరు లోగా తనకు తెలియజేయవలసిందిగా రాష్ట్రాల గృహ నిర్మాణ శాఖా మంత్రులను కోరినట్లు కేంద్ర వర్క్స్, గృహ నిర్మాణ శాఖ సహాయ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడిక్కడ తెలియజేశారు.

శ్రీ గుజ్రాల్ ఇక్కడ విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, ఇండ్ల స్థలాల స్వాధీనం అభివృద్ధికి అవసరమయే ఖర్చులు ప్రణాళికా పథకాలకు వెలుపల కేంద్రం భరిస్తుందని చెప్పారు.

కోటికి పైగా ఇండ్ల స్థలాలు అవసరమని అంచనా వేయబడిందని మంత్రి అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో 150 లక్షల వ్యవసాయ కుటుంబాలకు ఇండ్లు, భూములు లేవని జాతీయ సమూనా సర్వే ద్వారా తేలిందని శ్రీ గుజ్రాల్ అన్నారు.

వచ్చే జూన్‌లో ఢిల్లీలో జరిగే రాష్ట్రాల గృహ నిర్మాణ శాఖా మంత్రులు సమావేశంలో సబ్సిడీలు, వసతుల అభివృద్ధికి పథకాలు మొదలైన అంశాలపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని శ్రీ గుజ్రాల్ చెప్పారు.

అనివార్య కారణాలవల్ల ఆలస్యం

కొత్త ఎక్సయిజ్ పన్నులలో మినహాయింపు లేదు

లోక్‌సభలో ఫైనాన్స్ బిల్లును ప్రతిపాదిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 15: తీరనాయిలుపై తెలి విషయంలో తాను చేసిన ప్రకటనను తప్పు పడిచి తన బడ్జెట్ ప్రసంగంలో చేసిన ఎక్సయిజు ప్రతిపాదనలలో ఇంక మినహాయింపు ఉండబోదని ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

పద్దుల ప్రతిపాదనలను అమలులోకి తెచ్చే ఫైనాన్స్ బిల్లును ఆయన ప్రతిపాదించారు.

ప్రత్యక్ష పద్దులపై బాంబేలో సంఘం సిఫార్సులలో ప్రభుత్వానికి అభిప్రాయపడ్డ వైనాలనాటిని అమలు జరిపేందుకు త్వరలో తాను బిల్లు ప్రవేశపెట్టగలనని శ్రీ చవాన్ అన్నారు.

ఈ సంఘం సిఫార్సులు క్షీణగతిని పరిశీలించడానికి ప్రభుత్వము ప్రత్యేక చర్యలు తీసుకున్నదని ఆయన అన్నారు. ఈ సంఘం తుది నివేదికలో సూక్ష్మ ధనం వెలికి తీయడం, పన్నుల ఎగవేత నిరోధం, పన్నుల బకాయిల వసూళ్ళు, పొదుపు, పెట్టుబడికి పన్నుల విషయంలో ప్రోత్సాహం కల్పించడం వంటి గణనీయమైన సూచనలు కలవని ఆయన అన్నారు.

జూన్ నెలాఖరున అధినాయక సభ

భుట్టో సూచన

న్యూఢిల్లీ, మే 15: పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో తమ విదేశీ పర్యటన కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రధాని శ్రీమతి గాంధీతో అధినాయక చర్చలు జూన్ నెలాఖరులో జరగాలని సూచించినట్లు తెలుస్తున్నది.

జూన్ మొదటి వారంలో అధినాయకచర్చలు జరగాలని తేదీలను సూచిస్తూ శ్రీమతి గాంధీ వ్రాసిన లేఖకు భుట్టో సమాధానం నిన్న ఇక్కడకు చేరింది.

మందు పాతరల వ్యవహారం

అమెరికా రక్షణ శాఖ ప్రకటన

వాషింగ్టన్, మే 15: ఉత్తర వియత్నాం రేవులను దిగ్బంధం చేయడానికి తాము వేసిన మందుపాతరలు నిక్సన్ 22న మాస్కో వెళ్లడానికి బయలుదేరే వరకు మాత్రమే పని చేస్తాయని, ఈ పద్ధతిలో వాటిని తయారు చేయడం జరిగిందని నౌకాదళ వార్తలను అమెరికా రక్షణ శాఖ ఖండించింది.

ఈ వార్తలను బాధ్యత గల అధికారులు చెప్పినట్లు "న్యూయార్క్ టైమ్స్" పత్రిక వెల్లడించింది.

మందుపాతరలను గురించి, వాటి నాంకేతిక ఏర్పాట్లను గురించి తాను వివరించవలసి లేదని రక్షణ శాఖ ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ విలియం డీ బ్రిడ్జ్ చెప్పారు. 'న్యూయార్క్ టైమ్స్' వార్త నిజం కాదని ఆయన అన్నారు.

స్వరన్‌సింగ్‌తో కిసింగర్ రహస్య చర్చలు?

న్యూఢిల్లీ పత్రిక కథనం

న్యూఢిల్లీ, మే 15: అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ప్రత్యేక సంహోదారు డాక్టర్ హెన్రీ కిసింగర్ ఇటీవల ఢిల్లీ సందర్శించి, భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్‌తో రహస్యంగా చర్చలు జరిపారా?

ఒక న్యూఢిల్లీ పత్రిక తన వాషింగ్టన్ విలేకరి ఈ విషయమై పంపిన ఒక వార్తను తన వారంలోనే ప్రచురించింది. శ్రీ కిసింగర్ ఇటీవల ఢిల్లీ సందర్శించి, భారత్‌తో సుస్థిర శాంతి సాధనకు ప్రయత్నాలు జరిపినట్లు ఆ వార్త తెలిపింది. అయితే చాలామంది పాఠకులు ఆవార్తను నిజమనే నమ్మారు.

జనసంఘం నాయకుడు శ్రీ అటల్‌బిహారీ వాజపాయ్ నేడు లోక్‌సభలో ఈ విషయం ప్రస్తావించి, కిసింగర్ పర్యటనపై ప్రభుత్వం సభవారికి తెలియ జేయాలని కోరారు.

దానికి ప్రభుత్వ వర్గాల నుంచి ఏవిధ సమాధానాలు రాలేదు.

బంగ్లాదేశ్‌కు బ్రెజిల్ గుర్తింపు

ఢాకా, మే 15: బంగ్లాదేశ్‌ను లాంఛనంగా గుర్తిస్తూ బ్రెజిల్ నేడొక ప్రకటన చేసింది.

బంగ్లాదేశ్‌ను గుర్తించిన వాటిలో బ్రెజిల్ 71వ దేశం.

కోట్టాయం, మే 15: కేరళ పర్యటనలో ఉన్నటువంటి రాష్ట్రపతి వి. వి. గిరి ఆదివారం ఇక్కడ పర్యటించారు. ఆయన ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు ప్రజలు కృషి చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

ఆయన ఆదివారం ఉదయం కుమరకోం పక్షి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఆయన వెంట కేరళ గవర్నర్ శ్రీ కె. కె. విశ్వనాథన్ కూడా ఉన్నారు.

వేలం ప్రకటన

జె. పి. సోహన్‌రాజ్ సేల్స్‌బ్రోకర్ నెం. 19, బజారు వీధి, తిరుపతి. లైసెన్స్ నెం. CGR 10 — వారి వద్ద కుదువవుంచిన సరుకు వాయిదా పాయినప్పటికిన్నీ వారును తీసుకోనని కుదువ వగలను తిరుపతి కొత్త వీధి నం 8—3—263 ఇంటివద్ద 5.6.72 వ తేదీన ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం వేయబడును.

సత్తరల శ్రీరాములు శెట్టి, ప్రభుత్వము అనుమతి పొందిన యేలంధారు నెం 12.6.144 బజారు వీధి, చిత్తూరు.

టెండరు నోటీసు

బనగానపల్లె సహకార భూమి తనఖా బ్యాంకునకు రు. 45,000 లు విలువ గల పక్షాల భవనమును నిర్మించుటకు గుర్తించబడిన కంట్రాక్టర్లనుండి టెండర్లు కోరబడుచున్నవి. షరతులు నిబంధనలు మున్నగునవి బ్యాంకు ప్రెసిడెంటుగారి నుండి పొందతగ్గును. టెండర్లను రు. 1125/— ధరావతు సొమ్ముతో పంపవలెను. 22—5—72వ తేదీ ఉదయము 10 గంటలకు లోపుగా తీసుకొనబడును. దీపాజిట్టు తీసివేసి టెండర్లు పరిశీలింపబడవు.

యం. బలరామిరెడ్డి, ప్రెసిడెంటు

సహకారభూమి తనఖా బ్యాంకు లిమిటెడ్, బనగానపల్లె, కర్నూలు జిల్లా (ఎ.పి.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
(రహదారులు, భవనములు)
బిల్ టెండరు నోటీసు
నెం. 1/జి 4/72—73 తే. 4.4.72 నాడు

సవరణ

ది. 4—4—72వ తేదీని యీ ఆఫీసు వారు విడుదలచేసిన బిల్ టెండరు నోటీసు నెం: 1. జి 4/72—73 ఈ క్రింద నుదహరించబడిన పనికి చేరవలసిన టెండరు తేదీ 12—5—72 నుండి 12—7—72 తేదీ వరకు పొడిగింపబడినది.

పని పేరు :— శ్రీకాకుళము వద్ద నాగావళి నదిపై నిర్మాణమైన జాతీయ రహదారి మళ్ళీ వంతెన కి.యం. 2/988 వద్ద సాయస్తంభముపై చిన్నవంతెన నిర్మాణము.

తాలూకా నెం: 397 ఎ.హెచ్.5.

టెండరు షెడ్యూళ్ళు కొరకు దరఖాస్తులు తేది 24—6—72 తారీఖు లోపుగా తీసుకొనబడును. టెండరు షెడ్యూళ్ళను 29.6.72 తారీఖు నుండి 2—7—72 తారీఖు వరకు ఆఫీసు పనివేళయుకాలములో ఇవ్వబడును.

ఎత్తివేయబడిన టెండరు నోటీసు యొక్క మిగిలిన షరతులలో మార్పులేదు.

(సం) పి. ఎతిరాజులు
హెచ్‌ఆర్‌ఎం టెండింగ్ ఇంజనీరు, రోడ్డార్లు, భవనములశాఖ, విశాఖపట్టణము సర్కిల్, విశాఖపట్టణము.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజాపనుల శాఖ
(రహదారులు మరియు భవనములు)
సవరణ
బ్రిడ్జి టెండర్లు నెం. 6712
D4—72 తేది 5—5—72

ఈ ఆఫీసు చిన్ టెండరు నోటీసు నెం: 112—D4—71—72 తేది 28—3—72 నకు సవరణ.

ఈ ఆఫీసు చిన్ టెండరు నోటీసు నెం: 112—D4—71—72 తేది 28—3—72, నందు పేర్కొనిన పనులకు టెండర్లు తీసుకోబడు తేదీ 21—6—72 వరకు పొడిగించబడినది. టెండరు షెడ్యూళ్ళకు దరఖాస్తులు ఏ. 9—6—72 వరకు తీసుకోబడును. టెండరు షెడ్యూళ్ళు ది. 12—6—72 నుండి 17—6—72 వరకు ఇవ్వబడును. మిగిలిన వివరములలో మార్పులేదు.

సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. (ఆర్ అండ్ బి.) కాకినాడ సర్కిలు, కాకినాడ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీ శాఖ
అత్మకూరు డివిజను : కర్నూలు జిల్లా
వేలం నోటీసు

కర్నూలుజిల్లా అత్మకూరు డివిజను అడవులలో 1971—72 సంవత్సరపు డిపార్టుమెంటల్ ఎక్స్‌ట్రాక్షన్‌స్కీముకు సంబంధించిన కలప, వంటచెరకు బొగ్గు లాట్లవారీగా బైర్లూటి మరియు ఆత్మకూరు డిపోలలో ఇంతకుముందు వేలం Rc. No. 405 70 H/O తేది 8—11—71 మరియు 6—1—72 తేదీలలో ప్రచారముచేసిన కలప వంటచెరకు మరియుబొగ్గు మినహాయించి ఈ క్రిందకనుపరచిన తేదీలలో ఆత్మకూరు జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిచే గాని వారి ప్రతినిధివల్లగాని బహిరంగముగా వేలం చేయబడును. వేలం షరతులు వివరములు మొదలగునవి జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారి కార్యాలయము నందు పొందవచ్చును.

వేలం తేది	వేలంచేయబడు కలప	వివరములు
18 5.72 ఉ 11	గవర్నమెంటు టింబర్ డిపో బైర్లూటి	కలప 200cmక వంటచెరకు 4750 టన్నులు
20 5.72 ఉ. 11	గవర్నమెంటు టింబర్ డిపో ఆత్మకూరు	కలప 50cmక వంటచెరకు 483 టన్నులు బొగ్గు 1200 బస్తాలు.

(సం) సి. మురళీధరరావు
జిల్లా ఫారెస్టు ఆఫీసరు, ఆత్మకూరు.

కావలెను

శాంతినికేతన్, శాంతినగర్, గుడివాడ

ఇంగ్లీషు బి. ఇడి. (టీచర్స్), తెలుగు పండిట్ మరియు సెకెండరీ గ్రేడు ఉపాధ్యాయులు కావలెను. (అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును). అప్లికేషనులు వ్రాయవలసిన చిరునామా:

అట్లూరి జనవయ్య, బి. ఏ. లిట్.
ప్రిన్సిపాల్.

ఆంధ్రా యూనివర్సిటి
No. A. IV (1)/19581/72
Waltair dt. 26—4—1972
టెండరు నోటీసు

ఆంధ్రా యూనివర్సిటీ వార్డెన్ కాంపస్ నందు (ప్రొఫెసర్స్ క్వార్టర్స్) బ్లాకు నెం. 2 ను నిర్మించు పనికి సీలువేసిన టెండర్లను రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు వారిచే 2—6—72 తేది సా. 4 గంటల వరకు స్వీకరించెదరు. షెడ్యూలు, స్పెసిఫికేషన్లను దరఖాస్తు వ్రాసుకొని రు. 4లు పెండరు షెడ్యూలు ఖరీదు చెల్లించి రిజిస్ట్రార్ వారినుండి పొందవచ్చును.

వి. ఏ. నరసింగరావు
అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఫైనాన్స్.

ఆంధ్రా యూనివర్సిటి
No. A IV (1)/3756/72
Waltair dt. 26—4—72
టెండరు నోటీసు

ఆంధ్రా యూనివర్సిటీ వార్డెన్ కాంపస్ నందు న్యూ కెమిస్ట్రీ బిల్డింగ్‌కు తూర్పు వైపున ఎక్స్‌టెంషన్ పనులకు సీలువేసిన టెండర్లనురిజిస్ట్రార్, ఆంధ్రాయూనివర్సిటీ, వాల్తేరువారిచే 2—6—1972 సా.4గంటల వరకు స్వీకరించబడును. షెడ్యూళ్లు, స్పెసిఫికేషన్‌లను రు. 10 లు చెల్లించి, దరఖాస్తు వ్రాసుకుని రిజిస్ట్రార్ వారి నుండి పొందవచ్చును.

వి. ఏ. నరసింగరావు,
అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఫైనాన్స్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
నెం. 151 /D1/72 తే 5—5—72
నెం: 4/72—73 తేది 22.4.1972 గల చిన్ టెండరు నోటీసునకు పాక్షిక సవరణగా యీ క్రింది మార్పు గుర్తులగోరబడినది.

1. మద్రాస్—కలకత్తా రోడ్ కి. ఎం. 348 నుండి 362 (మైలు 215/0 నుండి మైలు 224/0 వరకు (వేపిమిత్రమ పర్దతి) (నిల్వపని) రోడ్ వెడల్పు చేయుట మరియు బలపర్చుటకు సంబంధించిన పనిని రద్దు చేయడమైనది.

పై చిన్ టెండరు నోటీసునకు సంబంధించిన ఇతర పనులు మరియు షరతులు మార్పులు లేక యథాప్రకారము వుండగలవు.

వి. రామారావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు (ఆర్‌అండ్‌బి)
ఎస్. హెచ్. సర్కిల్, నెల్లూరు.

కంతపల్లి పంచాయితీ సమితి
కార్యాలయము
టెండరు నోటీసు
RC. No. 452/72 dt. 10—5—72

చింతపల్లి పంచాయితీ సమితికి మామిడి పండ్లు, బత్తాయి, కమలా, నిమ్మ, జామి, మామిడి మొదలగు పండ్ల జాతుల మొక్కలు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. మొత్తము రూ. 20,000 వరకు ఖరీదు గల ఫలజాతుల మొక్కలు సరఫరా కావలెను. చింతపల్లి పంచాయితీ సమితి ఆఫీసులో 30—5—72వతేదీ సాయంకాలము 3 గంటల వరకు టెండర్లు తీసుకొనబడి 31—5—72 తేది సాయంకాలం 4 గంటలకు చింతపల్లి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరువారిచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని తెరువబడును. టెండరుతో కూడవత్తుగా రు. 500 లు చింతపల్లి సమితి పేరిట చెల్లించిన చలాను జతపరచి పంపవలెను. ధరావత్తు లేని టెండర్లు నిర్మొహమాటముగా తిరస్కరింపబడును. టెండరు షెడ్యూలు, చింతపల్లి బ్లాక్ బ్రెజరీలో రూ. 3 లు సమితి పండ్లకు జవకట్టి సరకు చలానా ఆఫీసు నందు దాఖలు చేసి తే. 25—5—72వ తేదీ నుండి తే. 29—5—72వ తేదీ ఆఫీసు పని చేయు కాలములో పొందవచ్చును. సరకు టెండరు షెడ్యూలు నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. టెండరు షెడ్యూలు ప్రచారము దరఖాస్తులు నింపవలయును.

ఎట్టి కారణము చూపెట్టకుండగనే చింతపల్లి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గారికి ఏ టెండరునుగాని, లేక అన్ని టెండరులు గాని తిరస్కరించుటకు అధికారం గలదు. అన్ని విషయములలో బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరువారిదే తుది నిర్ణయము.

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు,
చింతపల్లి.

ఉత్తరవియత్నాం రేవులపై అమెరికా చర్య: చౌ విమర్శ

పెకింగ్, మే 15 : ఉత్తర వియత్నాం రేవులలో మందుగుండు పాతరలు పెట్టడం, ఉత్తర వియత్నాంపై అమెరికా గైకొంటున్న తదితర చర్యలు వియత్నాం యుద్ధాన్ని తీవ్రంగా విస్తృతం చేయుటమే కాగలదని చైనా ప్రధాని చౌఎన్‌లై నిన్న రాత్రి విమర్శించారు.

ఒక విందులో చౌ ప్రసంగిస్తూ యుద్ధాన్ని విస్తృతం చేయటానికి సామ్రాజ్యవాదులు చేస్తున్న ప్రయత్నాలను చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఉత్తర వియత్నాం రేవులను దిగ్బంధం చేస్తూ అమెరికాగైకొన్న చర్యలను చౌ ఎన్‌లై విమర్శించటం యిదే ప్రథమం.

మే 22కు మందుగుండు పాతరలు పని చేయటంమానివేస్తాయి

న్యూయార్క్‌టైమ్స్ వెల్లడి

న్యూయార్క్, మే15: ఉత్తరవియత్నాంలోని హైఫాంగ్ తదితర రేవులను దిగ్బంధం చేయటానికి అమెరికా నౌకలు ఏర్పాటుచేసిన మందుగుండు పాతరలు, అధ్యక్షుడు నిక్సన్ మాస్కో యాత్ర ప్రారంభించేనాటికి అంటే మే 22వ తేదీకి వాటంతట అవే శక్తి విహీనం కాగలవని న్యూయార్క్ టైమ్స్ పత్రిక వెల్లడించింది.

బాధ్యతాయుతులైన వర్గాలవారు చెప్పిన సమాచారం బట్టి యీ పాతరలు మాగ్నటిక్ శక్తి గలవనీ, పాతరల ఏరివేతను నిరోధించటానికి అవి నిర్ణీత కాలాలలో వాటంతట అవే శక్తిని పుంజుకొనేటట్లు తయారు చేయబడినవనీ కూడా తెలుస్తున్నట్లు యీపత్రిక వ్రాసింది. కొన్ని రోజుల తరువాత యీ మందుగుండు పాతరలు శక్తి విహీనం అయిపోతాయట.

దక్షిణవియత్నాంలో ముప్పాతిక భూభాగం విమోచనదళం వశం

జైపూర్, మే 15 : దక్షిణ వియత్నాంలోని భూభాగంలో నాలుగింట మూడు వంతులు ఇప్పుడు విమోచనదళాల ఆధిపత్యంలో ఉన్నట్లు ఉత్తర వియత్నాం రాయబార కార్యాలయ పత్రికా వ్యవహారాల కార్యదర్శి శ్రీ లీమన్ తెలియ జేశారు.

విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ దక్షిణ వియత్నాంలోని ఒక కోటి 40 లక్షల మంది జనాభాలో కోటి మందికి పైగా విమోచనం కలిగినట్లు తెలిపారు.

అమెరికన్ దళాలు పూర్తిగా ఉపసంహరింపబడాలన్న అంశాలతో విప్లవ ప్రభుత్వం నమర్పించిన 7అంశాల కార్యక్రమాన్ని పూర్తిగా ఆమోదించటం మొక్కటే వియత్నాం సమస్యకు పరిష్కారం అని కూడా ఆయన పునరుద్ఘాటించారు.

—o:o—

దేశంలో "విడాకుల" సంఖ్య పెరుగుదల

కారణాలపై జూనియర్ ఛాంబర్ సభలో వివరణ

విజయవాడ, మే 15 : భారతదేశంలో విడాకుల సంఖ్య యిటీవల ఎక్కువ అవుతున్నది ఇందుకు కారణాలు అనేకం వున్నా ముఖ్యంగా పట్టణ జీవితపు వైవిధ్యపు పోకడలు ఉద్యోగాలు చేస్తున్న స్త్రీల సమస్యలు, దైనందిన జీవితం నిస్సారమై నిస్పృహకరమైన యాంత్రిక కార్యక్రమంగా మారి పోవటం కూడా కారణాలు

నిన్న ఉదయం స్థానిక దుర్గాభవన్ హాలులో జూనియర్ ఛాంబర్ ఆధ్వర్యాన భారత దేశంలో విడాకులు అన్న అంశం పై జరిగి చర్చలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ వై. వి. హనుమంతరావు వివరంగా చేసిన ప్రసంగంలో పై కారణాలు పేర్కొన్నారు. ప్రముఖ అడ్వకేటు అయిన ముఖ్య అతిథి యింకా యీ క్రింది అంశాలు పేర్కొన్నారు: వివాహం అనేది పేర్పాటు సాధ్యంకాని బంధనంగా హిందూ ప్రాచీన పద్ధతం భావించింది. దరిమిలా వివాహం సాంఘిక వ్యవస్థగా యిప్పుడు ఆధునిక సమాజములో ఒక ఒప్పందపు వ్యవస్థగా రూపొందినట్లు కనపడుతున్నది. ఇది పురాతన నుంచి మతానికి మన దేశంలో కూడా మారుతున్నది. మన దేశంలో విడాకులు కోరటానికి చుతం హక్కుకుంటున్న సంఘటనలున్నాయి. చట్టం వివాహితులైన వారిద్దరికి కాపురం చేసే హక్కును 2. పేర్పాటు యిద్దరూ కలిసి కోరే హక్కును 3. విడాకులు తీసుకుంటే మనోవర్తి హక్కును యిస్తున్నది. ఇది యిలా వుండగా మారుతున్న ఉద్రేకాల కారణంగా దేశంలో నేడు ఎక్కువ మంది పురుషులే విడాకులకై కోర్టులకు వస్తున్నారు. సంతానం లేని 30 నుంచి 35 సంవత్సరాల వయస్సు గలవారే విడాకులు ఎక్కువగా కోరుతున్నారు. నూటికి 90 పై బడి ఎక్స్‌పార్టీ విడాకులే మన కోర్టులు మంజూరు చేస్తున్నాయి. ఏది ఏమైనా విడాకుల విషయంలో దేశంలో ఒకే మాదిరి వర్తించే కోడ్ అవసరం.

నభకు జూనియర్ ఛాంబర్ అధ్యక్షులు శ్రీ ధర్మచంద్ చినాయకీయా, అధ్యక్షత వహించారు. శ్రీడి.నాగేశ్వరరావు ముఖ్యఅతిథిని పరిచయం చేశారు. శ్రీ జి. వి. పరదరాజులు స్వాగతం చెప్పారు. శ్రీ ఏ. మల్లిఖార్జున్ వందన సమర్పణ చేశారు.

సంజీవయ్య కుటుంబానికి సహాయం

రెండు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 15 : స్వర్గీయ శ్రీ దామోదరం సంజీవయ్య కుటుంబానికి చేయదగిన సహాయం గురించి రాష్ట్ర ప్రభుత్వం ఒక రెండు రోజుల్లో నిర్ణయం తీసుకొనగలదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఆయన సంస్మరణార్థం ఒక స్మృతివిహారం ఏర్పాటు విషయంలో కూడా త్వరలో నిర్ణయం జరుగుతుందని శ్రీ నరసింహారావు చెప్పారు.

శ్రీ సంజీవయ్య కుటుంబానికి ఏ రకంగా సహాయం అందజేయాలో ఆలోచించవలసిన దని తమ మంత్రివర్గ సహచరులు కొందరిని కోరామని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీ సంజీవయ్య సతీమణికి, పృద్ధురాలయిన తల్లికి కూడా సహాయం చేయాలన్నది తమ అభిప్రాయమని ఆయన చెప్పారు.

—o:o—

సర్వీస్ కమిషన్ అధ్యక్షపదవి

తాత్కాలికంగా డాక్టర్ డి. ఎన్. రెడ్డికి అప్పగింత

హైదరాబాద్, మే 15: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ డి. ఎన్. రెడ్డి తాత్కాలికంగా కమిషన్ అధ్యక్ష పదవి బాధ్యతలను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది.

సర్వీసు కమిషన్ అధ్యక్షుడు శ్రీశంకర్‌జీ పదవీ విరమణతో అధ్యక్ష పదవికి ఖాళీ ఏర్పడింది.

—o:o—

మాస్కో యాత్ర సమయంలో ఉత్తరవియత్నాంపై దాడుల నిలుపుదల: నిక్సన్ పోలా

పారిస్, మే 15: తాను మాస్కోలో వుండే వారం రోజుల సమయంలోను ఉత్తర వియత్నాంపై బాంబింగ్‌ను, గుండ్ల వర్షాన్ని నిలిపివేయగలమని అధ్యక్షుడు నిక్సన్ సోవియట్ యూనియన్‌కు హామీ ఇచ్చినట్లు ఫ్రెంచి పత్రిక ఫిగారో వెల్లడించింది.

దృఢచిత్తంతో కృషిచేస్తే గృహాల సమస్య పరిష్కృతి

కేంద్ర సహాయ మంత్రి గుజ్రాల్ ప్రకటన

కొచ్చిన్, మే 15 : వ్యవసాయ విప్లవం ద్వారా దేశంలో ఆహార సమస్య పరిష్కరించినట్లుగానే, దృఢచిత్తంతో కృషి చేస్తే మూడు నాలుగు సంవత్సరాలలో దేశంలోగృహాల సమస్యను పరిష్కరించటం సాధ్య పడుతుందని కేంద్ర గృహ నిర్మాణ శాఖ సహాయ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నిన్న ఇచ్చట పేర్కొన్నారు.

కేరళ గ్రామాలలో యిళ్లు లేని వారికై ప్రారంభింపబడిన లక్ష గృహాల నిర్మాణ కార్యక్రమానికి నిన్న ఆయన శంకుస్థాపనం చేస్తూ యిళ్ల నిర్మాణ ఉద్యమం ప్రజా ఉద్యమం కావాలనీ దీనిలో పుద్దులు యువకులు విద్యార్థులు, కార్మికులు పాల్గొనాలనీ అన్నారు.

కేరళలో యీ కార్యక్రమం క్రింద నిర్మాణమవుతున్న 8 కోట్ల యూనిట్‌ల మేరకు నివాస గృహాల కొరత ఉన్నట్లు తమ ప్రసంగంలో శ్రీ గుజ్రాల్ అన్నారు. దేశ జనాభాలో యిప్పుడు 40 కోట్ల మందికి గృహాలులేవు. ఈ సమస్య వలన, దేశంలో పెరిగిన జరుగుతున్న ఆర్థిక, సాంఘిక అభివృద్ధి కనబడకుండా పోతున్నదని కూడా ఆయన అన్నారు.

భూగరిష్ఠ పరిమితి పరిశీలక సంఘం

మే 29న నివేదిక సమర్పించే సూచన

హైదరాబాద్, మే 15: భూగరిష్ఠ పరిమితి సమస్య గురించి పరిశీలించడానికి కాంగ్రెస్ నాయకుల సమావేశంలో నిర్ణయించినట్లు సంఘం మే 29 న తన నివేదికను సమర్పించగలదని కొంటున్నారు. 9 మంది సభ్యులు గల ఈ సంఘం నిన్న ఇక్కడ సమావేశమై తన పరిశీలనకు నివేదించబడిన కొన్ని అంశాల గురించి చర్చించింది. నివేదికను ఖరారు చేసే ముందు ఈ సంఘం కొంతమంది ముఖ్యమంత్రులను సంప్రతించవచ్చు. ముఖ్యమంత్రులు జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొనడానికి మళ్ళీ ఇక్కడకు వస్తారు.

మాకు కూడా తగుల్తుంది

భూగరిష్ఠ పరిమితిపై ముఖ్యమంత్రి ఛలోక్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 15 : భూగరిష్ఠ పరిమితి విధానపు నుంచి మంత్రులుగాని, సామంత్రులుగాని తప్పించుకోలేని పరిస్థితి ఇప్పుడు ఉత్పన్నమయింది.

రాష్ట్ర మంత్రివర్గంలోని ఎందరికి ఈ పరిమితి వలన దెబ్బతగులుతగలదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును నిన్న పత్రికా విలేకరులు ప్రశ్నించగా మాకు కూడా తగుల్తుంది అని ఆయన నవ్వుతూ జవాబిచ్చారు.

మంత్రివర్గం మొత్తం మీద దెబ్బ తినేది ముఖ్యమంత్రియే గదా అని ఒక విలేకరి చమత్కరించారు. ముఖ్యమంత్రి వెంటనే సర్దేసి అవును తప్పుతుందా అని సూక్ష్మరీగా సమాధానమిచ్చారు.

అయితే ఆయనకుగాని, మంత్రివర్గ సహచరులకుగాని ఎంత వరకు దెబ్బ తగులుతుందో ముఖ్యమంత్రి వివరించలేదు.

భూముల అన్యాక్రాంతం ఆర్డినెన్సు వెంటనే ఉపసంహరించాలి

ముఖ్యమంత్రికి మాజీ మంత్రి తిమ్మారెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 15 : భూముల అన్యాక్రాంతాలను నిషేధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్సును వెంటనే ఉపసంహరించి, అధికోత్పత్తికి రైతుల పరపతి సౌకర్యానికి దోహదం చేయవలసిందని మాజీ రెవిన్యూ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నిన్న ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర రైతు సదస్సు తరపున సహకార సంఘం కార్యాలయ భవనంలో ఏర్పాటు చేసిన సభ నేటి సాయంత్రం పత్రికా ప్రతినిధుల సమావేశంగా మారింది. దాదాపు పది మంది పత్రికా ప్రతినిధులతో సహా యీ సమావేశానికి కేవలం ముప్పది మంది మాత్రమే హాజరు అయ్యారు. శ్రీ తిమ్మారెడ్డి యీ రైతు సమావేశాన్ని చివరికి పత్రికా ప్రతినిధులతో యిష్టాగోష్ఠి సమావేశంగా మార్చారు.

ఈ యిష్టాగోష్ఠి సమావేశంలోనే ముఖ్యమంత్రికి పై విజ్ఞప్తి చేస్తూ శ్రీ తిమ్మారెడ్డి రాజకీయ కారణాలతో యీ ఆర్డినెన్స్ దుందుడుకుగా తీసుకుని రాబడిందని విమర్శించారు. దేశంలో కమ్యూనిస్టులకాంగ్రెసు ద్వారా రక్తపాత రహితంగా తమ లక్ష్యాలను తెలివిగా నెరవేర్చుకొంటున్నారని పలువురు మేధావుల అభిప్రాయంలో తాను ఏకీభవిస్తున్నానని ఆయన చెప్పారు.

కేంద్ర భూసంస్కరణల సంఘంలో వ్యవసాయాన్ని గూర్చిగాని రైతుల బాధలను గూర్చిగాని తెలిసినవారు ఎవరూ లేరని శ్రీ తిమ్మారెడ్డి వ్యాఖ్యానించారు.

రైతులచే ఎం. ఎల్. ఎ. లు ఫైనాన్సో కృష్ణా గుంటూరు ఉభయ గోదావరి జిల్లాలలోని కొందరు రైతులు భూసంస్కరణలకు వ్యతిరేకంగా తమ శాసన సభ్యులను ఫోరాలో చేస్తామని తమతో చెప్పారని ఆయన చెప్పారు. ఏవైనా పరిమితులు విధించటానికి ముందుగా మంత్రులు ఉద్యోగులు—కంపెనీ నిర్వాహక ఉద్యోగుల వేతనాలపై పరిమితులు విధించాలనీ ఆ తరువాతనే వ్యవసాయ పరిమితులు విధించటం ఆలోచించాలనీ శ్రీ తిమ్మారెడ్డి వాదించారు.

1949 నుండి భూసంస్కరణల బిల్లు ప్రవేశ పెట్టటానికి యిది మూడవ ప్రయత్నమని భూములపై పరిమితి విధించినా యీ దేశంలో యింకా 90 శాతం భూములు లేనివారు ఉండ గలరని ఆయన అన్నారు. దేశంలో ప్రతి ఎకరం భూమి సాగు లాయకీచేసి అధికోత్పత్తికి దోహదం చేసే చర్యలు ముందుగా తీసుకోవాలని ఆయన చెబుతూ తుంగభద్ర డాంనిర్మించి యిరవయ్యేళ్లు అయినా రాష్ట్రంలో ఆరు మంత్రి వర్గాలు మారినా తుంగభద్ర నీటిని వినియోగించి వ్యవసాయానికి తగిన ఏర్పాట్లు చేయడం జరుగలేదని ఆయన ఆవేదనతో అన్నారు.

ప్రజలు వోట్లు యిచ్చి కాంగ్రెసును గెలిపించటం భూసంస్కరణల కోసరమేనని వ్యాఖ్యానించటం పొరపాటనీ— కాంగ్రెసువిన్నికల ప్రణాళికను చదివినవారు ఎందరు ఉంటారనీ శ్రీ తిమ్మారెడ్డి గట్టిగా ప్రశ్నించారు. పారీ అధినేత, స్థానిక సమస్యలు, మంత్రుల వాగ్దానాలు వలన కాంగ్రెసు అఖండ విజయం చేకూరిందని ఆయన అన్నారు. సాంఘిక న్యాయం, ఆర్థిక సమానత్వం అనేవి ప్రజోపయోగపరిచే వారి నుండే ప్రారంభం కావాలనిఆయన కోరారు.

అన్యాయానికి వ్యతిరేకంగా తాము ఇప్పుడు ఆందోళన ప్రారంభిస్తున్నామని చెబుతూ శ్రీ తిమ్మారెడ్డి రైతులలో చైతన్యం తీసుకురావటానికి యీ నెల 17 నుండి కోస్తా జిల్లాలంతా పర్యటిస్తున్నామని చెప్పారు. భూములపై పరిమితి ముసుగుందు జాతీయకరణకు దోహదం చేయగలదనీ అది కమ్యూనిస్టుల విధానమనీ శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు. భూమి లేని వారి సమస్యలను భూసంస్కరణలలో జోడించటం అనేవేకమని— అలా చేయరాదని ఆయన అన్నారుపె

విజయవాడలో కిరాణా వర్తకులకు "లెవీ" పంచదార సరపరా

విజయవాడ, మే 14 : లెవీ పంచదార కోటా నగరంలో సూపర్ బజార్ దక్షిణ మధ్య రైల్వే సహకార స్టోర్సులలో పాటు స్థానికంగా ఉన్న 73 కిరాణా దుకాణాలకు కూడాబక్కొక్క వర్తకునికి ఆరుబస్తాలవంతున మంజూరు అయినట్లు నిన్న ఇక్కడ కిరాణావర్తకసంఘం వర్గాల ద్వారా తెలియ వచ్చింది. మొత్తం 73 దుకాణాలకు 438 బస్తాలు, సూపర్ బజారుకు, కోఆపరేటివ్ స్టోర్సు యొక్క బ్రాంచీలకు కలిపి మొత్తం 2800 పైబడి, రైల్వే కోఆపరేటివ్‌కు 27 బస్తాలు కేటాయింపబడ్డట్లు తెలుస్తోంది.

అయితేస్థానిక కిరాణా వర్తకులు తమకు కోఆపరేటివ్ స్టోర్సులతో సమంగా కోటా ఛాన్సులని గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్నారు. దీనిపై వారు కోర్టుకువెళ్లటంకోర్టులో వర్తకులకు సుముఖంగానే తీర్పు రావటం జరిగింది.

నిన్న సాయంకాలం సమావేశమై యీ 73 మంది కిరాణా వర్తకులు తమకు సబ్ కలెక్టర్‌తో జరిగినమంతనాల ఫలితంగా అభ్యర్థించిన యీ కోటాను తమ హక్కులకు భంగంకాని రీతి నిరసన తెలుపుతూ సోమవారం నాడు తీసుకొనే నిర్ణయం తీసుకో గలరని వర్తక సంఘం ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

దుకాణదారులకు యీ పంచదార అమ్మవలసిన రేటు కాని కార్డులు కేటాయించటం కాని జరుగలేదు అని కూడా తెలియవచ్చింది.

తమకు యీ కేటాయింపు తీవ్ర అసంతృప్తి కలిగించింది అని ముందు చర్యల విషయమై యోచిస్తున్నామని ఒక వర్తక సంఘ ప్రతినిధి అన్నారు.

విజయవాడలో "ప్రభాత్" సర్కస్ ప్రారంభం

విజయవాడ, మే 15 : సర్కస్‌లో రెండు రకాల సాహస కృత్యాలుంటాయి. ఒకటి మనుష్యులు చేసేవి రెండు జంతువులచేత చేయించేవి. 25 అడుగుల ఎత్తున త్రాళ్ల మీదకు మెట్ల మీదుగా పెద్దపులి ఒకటి ఎక్కుతుంది. తాళ్ల మీద యిట్టునించి అటు అటు నుంచి ఇటూ రాదున్నుంది ! ఒక అమ్మాయి 8 అడుగుల ఎత్తున ఒక చెక్క చక్రంలో మేకుల మధ్య నిలబడుతుంది. ఈ 'చక్రం' తిరుగుతూ ఉంటే, మరో అమ్మాయి 10 అడుగులఎత్తున తీగపై ఒంటి కాలి మీద నిలబడి ఎనిమిది కత్తులు చక్రంపై తగిలేలా విసురుతుంది. ఒకసారి కత్తుకు గంతలు కట్టుకుని మరి ఒకసారి మంటలు కక్కే కత్తులు మొత్తం 24 సార్లు విసురుతుంది. 24 క్షణాలు లేదా 30 క్షణాలు మాత్రం జరిగే యీ సాహస విన్యాసం తర్వాత పూపరి బిగపట్టిన ప్రేక్షకులు అమ్మయ్య అని పూపరి పీల్చుకున్నారు. కరతాళ ధ్వనులు అంచేతనే వినిపించలేదు. ఈ రెండు నర్సిటి నుంచి విజయవాడ జింఖానా మైదానంలో నగర పురపాలక సంఘాధ్యక్షులు డా. గిడ్డి పూర్ణచంద్రరావు ముఖ్య అతిథిగా ప్రారంభమైన ప్రభాత్ సర్కస్‌లోనివి !

ప్రభాత్ సర్కస్‌లో పాతికపైగా సాహస విన్యాసాలున్నాయి. పూయలపైమొగ్గలు ప్రత్యేక ఆకర్షణగా ప్రారంభమైన ఈ సర్కస్‌లో 5 సింహాలు 7 సింగములు పాల్గొన్న ఆఖరి ఫీటు కూడా బాగుంది.

ఏనుగు మూడు చక్రాల సైకిల్ మీద ఆడిన ఆట అమ్మాయిలు ఒంటి చక్రాలపై సైకిళ్ల మీద చేసిన ఫీట్లు ముఖ్యంగా ఆడిన బంతిఆట సరదాగా ఉన్నాయి. సర్కస్ ప్రదర్శనలో రోజుకు రెండుసార్లు అందరికి శలవైన ఆదివారం నాడు మూడుసార్లు మనుషులూ జంతువులు కూడా 'కత్తి" మీద కత్తులతోను "సాము"గా సాహసాలు చేస్తూంటారు. ఈ సర్కస్‌లో తీగె మీద మూడు సైకిళ్ల సాహస కృత్యం "మోటారు జీపు గెంతు" గుర్రాల మీద ఫీట్లు, మొదలైన మామూలుసర్కస్ విన్యాసాన్నీ ఉన్నాయి. మొత్తం 400 మంది సర్కస్ క్రీడాకారులు 15 ఒంటెలు, 12 ఏనుగులు 25 గుర్రాలు, ఎలుగుబంట్లు కోతులు మొదలైనవన్ని చేసే ఫీట్లు అన్ని సుమారు మూడుంపాతిక గంటల సేపు సాగే ఈ ప్రభాత్ సర్కస్ ఎండాకాలపు ప్రేక్షకులకు ఆహ్లాదాన్ని ఆనందాన్ని కలిగించే అవకాశాలున్నాయి.

కాంగ్రెస్ కార్యవర్గంలో మార్పు వుండదు

ఎస్. డి శర్మ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 15: కాంగ్రెస్ ప్రస్తుత కార్యవర్గాన్ని ఎ. ఐ. సి. సి. సమావేశం జరిగే వరకు పునర్వ్యవస్థీకరించరాదని కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శ

తెలంగాణా సిబ్బందికి న్యాయం చేకూర్చడంలో ప్రభుత్వం వైఫల్యం

తెలంగాణా ఎన్. జి. వోల సంఘం విమర్శ

హైదరాబాద్, మే 15 : తెలంగాణా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అమర సైతే రాజ్యాంగ సవరణ ద్వారా కొన్ని సమర్థమైన చర్యలు తీసుకొనబడుతుందని 1970 మే నెల 11న ఢిల్లీలోను, 1972 ఫిబ్రవరి 17న నాగార్జునసాగర్‌లోను తెలంగాణా ఎన్. జి. ఒ. ల ప్రతినిధివర్గాలకు ప్రధానమంత్రి హామీలు ఇచ్చినప్పటికీ, తెలంగాణా ఉద్యోగులకు జరిగిన అన్యాయాలను తొలగించడానికి సమర్థమైన చర్యలేవీ తీసుకొనడం జరగలేదని నిన్న ఇక్కడ సమావేశమైన తెలంగాణా ఎన్. జి. ఒ. ల సంఘం స్థాయి సంఘం ఒక తీర్మానంలో పేర్కొన్నది.

ఈ తీర్మానం నేడు పత్రికలవారికి విడుదల చేయబడింది. ఆ తీర్మానంలో ఇంకా ఇలా పేర్కొనబడింది: "ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ప్రాంతాల సర్వీసులను విభజించడం లేక క్రమబద్ధం చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంలో స్థాయీ సంఘం విజ్ఞప్తి చేసింది. అసమర్థమైన రాజ్యాంగం సవరణ ద్వారా తెలంగాణా ఉద్యోగులకు పాత కాలంనుంచి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని కోరింది".

తెలంగాణా ఎన్. జి. ఒ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి ఈ విషయమై మే 12న ప్రధానమంత్రికి ఒక జ్ఞాపకం కూడా పంపారు.

తెలంగాణాలో 20 వేల మంది ఉద్యోగులకు ఒకటి నుంచి 20 సంవత్సరాల సర్వీసు ఉన్నా, వారి సర్వీసులు క్రమబద్ధం కావడం జరుగలేదని, స్థాయీ సంఘం పేర్కొన్నది. ప్రభుత్వము సరిగ్గా క్రమబద్ధం చేయడానికి బదులు, పాదువు పేరుతో ఉద్యోగులను రిట్రెంచ్ చేస్తున్నదని, ఇటీవల శాసనసభలో ముఖ్యమంత్రి స్పష్టంగా చేసిన ప్రకటనలకు ఇది విరుద్ధమని ఆ తీర్మానం తెలిపింది.

తెలంగాణా ఉద్యోగులకు అనుకూలంగా కొన్ని తీర్పులు, రాష్ట్ర హైకోర్టు వరకూ సంఘాలు, ఉన్నతాధికారులు చేసిన నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపలేదని ఈ తీర్మానం వివరించింది తెలంగాణా ప్రాంతం ప్రజల ఉద్యోగాలు, విద్యా సౌకర్యాల కల్పనకు సంబంధించి వాటి విషయంలో కొన్ని రక్షణల అమలుకు ముల్కీ నిబంధనలను ఆంధ్ర హైకోర్టు పుల్‌బెంచి కొట్టివేసిన తీర్పు కూడా తెలియజేసింది.

ప్రత్యేక తెలంగాణా ఏర్పడినేనే తమ సమస్యలు పరిష్కారం కాగలవని 1969 మార్చి 30న తాము చేసిన తీర్మానాన్ని ఈ సందర్భంలో స్థాయీ సంఘం ప్రస్తావిస్తూ, ఆ తీర్మానం పట్ల తన విచారాన్ని వ్యక్తపరచింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, ప్రభుత్వ ప్రయోజిత రంగాల ఉద్యోగుల విషయాలలో అసమానతలను తగ్గించాలని, ఎన్. జి. ఒ. ల వాళ్ళవ తరగతి సిబ్బంది పదోన్నతి పన్ను మినహాయించాలని, ప్రభుత్వోద్యోగులందరికీ ఆదాయం పన్ను మదింపు పరిమితిని 5 వేల నుంచి 10 వేల రూపాయలకు పెంచాలని, పెన్షన్ చెల్లింపు ఉత్తర్వు పదవీ విరమణ చేసిన తేదీనాడు జారీ చేయాలని, ఉద్యోగుల సర్వీసును సరిదిద్దిన రూప్య నిర్ణయికలు (కాన్సిడెన్షియల్ రిపోర్టులు) రద్దు చేయాలని కూడా కోరింది.

ఇతర జిల్లాలతోపాటు నల్గొండ, నంగారెడ్డి, ఆదిలాబాద్‌లోని జిల్లా ప్రధాన కేంద్రాల ఉద్యోగులు ఇంటి అద్దె అలవెన్సు పెంపుకు విస్తరించాలని, అవసరమయితే ఇందుకు కడప, కరీంనగర్‌లోవలె జనాభా ప్రాతిపదికను గుడలించాలని కూడా ప్రభుత్వాన్ని ఈ సంఘం కోరింది.

తాడేపల్లిగూడెం గ్రంథాలయం

అభివృద్ధికి మంత్రి దేవానందరావు వాగ్దానం

తాడేపల్లిగూడెం, మే 15 : రాష్ట్ర విద్య, విజ్ఞాన శాఖామంత్రి శ్రీ పి. హెచ్. దేవానందరావు ఇచట ప్రభుత్వ శాఖ గ్రంథాలయమును సందర్శించారు. జిల్లా గ్రంథాలయ సంఘ సభ్యులు శ్రీ మేమూరి గోపాలకృష్ణమూర్తి సన్మానపత్రం సమర్పించారు. గ్రంథాలయ అభివృద్ధి పనులను గూర్చి డా: రాజేశ్వరరావు, శ్రీమతి దానమ్మ, శ్రీ మెండు సరసింహారావు, శ్రీ వి. వి. కె. సచ్చిదానందంలు ప్రసంగించారు.

గ్రంథాలయ దుస్థితికి మంత్రి తమ నివాసమును వ్యక్తపరచుచూ, అభివృద్ధి పనులకు వెంటనే పూనుకొనగలమన్నారు. పాటశాల ప్రతినిధిగా శ్రీ పి. సుబ్బారావు, 200 పంతకములు గల వినతిపత్రమును సమర్పించారు. శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణ పాటశాల తరపున సన్మాన పత్రమును సమర్పించారు. జిల్లా డిపాజిటరీ తరపున శ్రీ మెట్ల నాగేశ్వరరావు విజ్ఞాపన పత్రమును సమర్పించారు.

జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు శ్రీ వేణుంట దశరథరామయ్య సభకు అధ్యక్షత వహించారు. లైబ్రేరియన్ శ్రీ ఎస్. లాల్ అహమ్మద్ వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

ముజీబ్‌తో చర్చలకు ఢాకా పయనం

న్యూఢిల్లీ, మే 15: విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ విధాన నిర్ణాయక సంఘం అధ్యక్షుడు శ్రీ డి. పి. ధర్ షేక్‌ముజిబుర్ రెహమాన్‌తోను, తదితర బంగ్లాదేశ్ నాయకులతోను చర్చలను కొనసాగించడానికి ఢాకా వెళ్ళారు. నిన్న సాయంకాలం ఇక్కడకు వచ్చారు.

శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ భుట్టో మధ్య వచ్చే వారంలో జరుగనున్న అధినాయక సమావేశంలో బంగ్లాదేశ్ గురించి చర్చకు వచ్చే సమస్యలపై బంగ్లాదేశ్ ప్రభుత్వ వైఖరిని తెలుసుకోడానికి శ్రీ ధర్ ప్రయత్నిస్తారు.

అధినాయక సమావేశం కోసం పన్నాలు జరిపేందుకు భారత పాక్ దూతల మధ్య ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చల వివరాలను బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి శ్రీ అబ్దుస్ సమద్ ఆజాద్ ద్వారా బంగ్లాదేశ్ నాయకులకు ఇదివరకే తెలియపరచడం జరిగింది. శ్రీ ధర్ మే 17 న ఢిల్లీకి తిరిగి వస్తారు.

—:o:—

పశ్చిమ బెంగాల్ ఎన్నికలపై ఆరోపణలు

అనధికార దర్యాప్తు కు శ్రీ జయప్రకాశ్ యోచన

కలకత్తా, మే 15 : గత శాసన సభ ఎన్నికలలో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ, మరికొన్ని ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలపై అనధికార దర్యాప్తు సంస్థాన్ని ఏర్పాటు చేయడానికి గల వెసులుబాటును పరిశీలిస్తున్నామని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశనారాయణ లుక్కడ పేర్కొన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల సంఘం తీర్మానం

(1వ పేజీ తరువాయి)

కాకపోయినా, లోగడ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పని చేసినట్లు ఆరోపణలు వున్నవారికి కూడా అభ్యర్థిత్వాలు ఇవ్వరాదని నిర్ణయించినట్లు శ్రీ ఇస్మాయిల్ వెల్లడించారు.

అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లభించేట్లు చూడాలని కూడా నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

అయితే ప్రస్తుతము పదవీ కాలం ముగుస్తున్న శ్రీమతి వాలేరమణారావు, శ్రీ కంపెల్ బేగ్, శ్రీ అప్పికట్ల జోసెఫ్‌లకు తిరిగి అభ్యర్థిత్వము లభించే అవకాశాలు తోసివేయజాలమని, వారు ఒక పర్యాయమే సభ్యులుగా వుండడం ఇందుకు ఒక కారణమని శ్రీ ఇస్మాయిల్ వివరించారు.

శాసనసభ నియోజకవర్గంనుంచి శాసన మండలికి ఖాళీ అవుతున్న 11 స్థానాల్లో 8 స్థానాలకు కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని శ్రీ ఇస్మాయిల్ ప్రకటించారు.

ఉభయ గోదావరి జిల్లాలు, కర్నూలు, చిత్తూరు, కడప, అనంతపురం స్థానిక సంస్థల నియోజక వర్గాల నుండి జరిగే 10 స్థానాలకు కాంగ్రెస్ పోటీ చేస్తోందని ఆయన తెలిపారు.

పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజక వర్గాలకు కూడా కాంగ్రెసు అభ్యర్థులను పోటీ పెట్టే విషయం పరిశీలనలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

శాసనమండలి అభ్యర్థిత్వాలు కోసం ప్రదేశ్ కాంగ్రెసుసంఘానికి దాదాపు 500 దరఖాస్తులు అందినట్లు శ్రీ ఇస్మాయిల్ చెప్పారు.

అభ్యర్థిత్వాలు ఆంధ్ర తెలంగాణాలకు లోగడ దామాషాప్రకారం కేటాయించడం జరుగుతుందని ఆయన అన్నారు.

రాజ్యసభ ఎన్నికల సమయంలో పార్టీ సభ్యులు ఇతరులకు వోటు చేసిన సంఘటనలు ఈ పర్యాయం పునరావృతం కాబోవని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

రాష్ట్రంలో పార్టీ క్రమశిక్షణారాహిత్యం గురించి పరిశీలనకు ఒక సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఏ. ఐ. సి. సి. తమను కోరిందని, ఢిల్లీ నుండి రాగానే ఆ సంఘాన్ని నియమిస్తామని శ్రీ ఇస్మాయిల్ చెప్పారు.

అఖిల భారత కాంగ్రెసు సంఘం పలు పనిష్టంగా పని చేయడానికి వీలుగా ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాన్ని పునర్నిర్మించుకోవలసిన్నట్లు ఆయన తెలిపారు.

పురపాలక సంఘాలకు జరిగే ఎన్నికలలో కూడా కాంగ్రెసు పార్టీ అధికారికంగా పోటీ చేయాలని సంకల్పించినట్లు ఈ సందర్భంలో అఖిలభారత కాంగ్రెసు సంఘం ఆమోదం పొందినట్లు శ్రీ ఇస్మాయిల్ వెల్లడించారు.

తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు సంఘం అంతకు ముందు శ్రీ టి. అంజయ్య అధ్యక్షతన సమావేశమై శాసనమండలి ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించే విషయంలో తీసుకోవలసిన చర్యలను ప్రదేశ్‌కాంగ్రెసు సంఘానికి సిఫార్సు చేసింది.

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం సమావేశానికి ముఖ్యమంత్రి ప్రభృతులు హాజరయ్యారు. సంఘం సభ్యుడు శ్రీ కొత్త రమురామయ్య, శ్రీ మేమూరి నాగేశ్వరరావు హాజరు కాలేదు.

సాయుధ దళాల ప్రధానాధికారి జనరల్ హుస్సేన్‌షా ఇటీవల నేపాల్‌లోని పోఖ్రాలో జరిగిన మాజీ సైనికుల సభలో, యుద్ధంలో మరణించిన గూర్ఖా సైనికుల భార్యలకు సగటు బహుమతులు అందజేసినప్పటి చిత్రం

ప్రభుత్వం చక్కెర విధానంపై లోక్‌సభలో గందరగోళం

ఫ్యాక్టరీలలాభాలను పెంచేదోరణిపై సభ్యులవిమర్శ

న్యూఢిల్లీ, మే 15 : చక్కెర విషయములో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం పట్ల నేడు లోక్‌సభలో కోపోద్రిక్తులైన కాంగ్రెసు సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు తీవ్ర అసంతృప్తి ప్రకటించారు.

చెరకు రైతులు, చక్కెర వినియోగదారులు ప్రయోజనాలు దెబ్బతినే విధంగాను, చక్కెర పరిశ్రమదారులు విపరీతంగా లాభాలు గడించడానికి అనుమతించే విధంగాను ప్రభుత్వ విధానం ఉన్నదని సభ్యులు విమర్శించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఈ సమస్య ప్రస్తావనకు వచ్చింది.

చక్కెర విషయంలో ప్రభుత్వ విధానం ఇంకా పరిశీలనలోనే ఉన్నదని వ్యవసాయశాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ షేర్‌సింగ్ ప్రకటించగానే సభ్యులు నిరసనలు తెలియజేశారు.

ప్రభుత్వము చెప్పిన సమాధానాల పట్ల శ్రీయుతులు జ్యోతిర్మయిబాసు, ఇంద్రజిత్ గుప్తా, ఎ. బి. వాజపాయి, డి. ఎస్. తివారి, బి. పి. మౌర్య, పి. నరసింహారెడ్డి, నరసింగ్‌నారాయణ్‌పాండే, ఇద్దరు డి. ఎం. కె. సభ్యులు అసంతృప్తి ప్రకటించారు.

చక్కెర ఉత్పత్తి, ఖర్చు గురించి జ్యోతిర్మయిబాసు అడిగిన అనుబంధ ప్రశ్నకు నోటీసు కావాలని మంత్రి కోరినప్పుడు సభలో కొంత సేపు గందరగోళం జరిగింది.

ప్రశాంతంగా ఉండాలని ఉపసభాపతి శ్రీ జి. జి. స్వెల్ పలుసార్లు విజ్ఞప్తి చేశారు. మంత్రి ఇంటి వద్దనే సమాధానాన్ని సిద్ధం చేసుకొని సభకు రావాలని కూడా ఆయన అన్నారు.

శ్రీ పి. నరసింహారెడ్డి అడిగిన ప్రధాన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ చక్కెర ఉత్పత్తి, ఖర్చుపై చక్కెర మిల్లులు పొందే లాభాలు ఆధారపడి ఉంటాయని, చెరకు రేటు, చక్కెర దిగుబడి, సిజన్ వ్యవధి, జీతనాతాలు, నిర్వహణ ఖర్చు, అమ్మకాలపై రాబడి వీటన్నిటిపైనా కూడా ఆధారపడి ఉన్నదని చెప్పారు.

మంత్రి శ్రీ సింగ్ ఇంకా ఇలా అన్నారు : "ఈ అంశాలు కూడా వివిధ ఫ్యాక్టరీలకు వివిధ రకాలుగా ఉన్నవి. ఉత్పత్తి ఖర్చు, లాభాలు కూడా ఒక ఫ్యాక్టరీకి మరొక ఫ్యాక్టరీకి తేడా ఉంటాయి.

ప్రస్తుత సీజనులో చెరకునకు చెల్లించినధరలో కూడా వ్యత్యాసంవున్నది. సీజను ఇంకా కొనసాగుతున్నది. అంచేత కొన్ని ఫ్యాక్టరీలు అధికంగా లాభాలు పొంది ఉన్నప్పటికీ మొత్తము ఫ్యాక్టరీలకు ఎంత లాభాలు వచ్చినదీ అంచనా వేయడం కష్టం.

బహిరంగమార్కెట్‌లో చక్కెర విక్రయం వల్ల ఎక్కువ రాబడి వచ్చినందున, దేశమంతటా గల చక్కెర ఫ్యాక్టరీలు ప్రభుత్వము నిర్ణయించిన కనీస ధర కంటే ఎక్కువ ధరనే రైతులకు చెల్లించాయి.

ఎగుమతి డిపోకు 60 శాతం ఉత్పత్తినే అందజేయడానికి బదులు మొత్తం ఉత్పత్తులను ప్రభుత్వము స్వాధీనపరచుకుని తన ఏజన్సీల ద్వారా పంపిణీ చేయించాలని శ్రీ ఎ. బి. వాజపాయీ సూచించారు.

నిహార్ ఆస్కార్ ప్రశ్నకు మంత్రి షేర్ సింగ్ సమాధానమిస్తూ ప్రస్తుత చక్కెర విధానాన్ని ఏ విధంగా మార్చు చేయాలో ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తుది నిర్ణయం తీసుకున్న తర్వాత ప్రకటించగల పని చెప్పారు.

భీమవరంలో ఆటో పరిశ్రమల సంఘం వార్షికోత్సవం

భీమవరం, మే 15 : భీమవరం ఆటో పరిశ్రమల సంఘం ద్వితీయ వార్షికోత్సవము పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ తటవర్తి సరసింహారావు అధ్యక్షతన జరిగింది.

లఘు పారిశ్రామిక వేత్తలకు, చిన్న తరహా పరిశ్రమలకు ప్రభుత్వము సహకరిస్తున్న విధానాల్ని గురించి వివరించి సంఘం ప్రభుత్వ సహకారాన్ని అందుకుని అభివృద్ధి చెందవలసినదిగా శ్రీ నరసింహారావు సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ సి. హెచ్. అప్పలరాజు, శ్రీ కె. కృష్ణమోహన్, శ్రీ పి. వెంకటరాజు స్థానిక స్టేట్ బ్యాంకు ఏజంటు శ్రీ వడ్డాది బ్రహ్మలింగం ప్రసంగించారు.

సంఘం అధ్యక్షులు శ్రీ టి. ఎస్. భగవానులు తమ స్వాగతోపన్యాసములో రెండు సంవత్సరాలలోను సంఘం సాధించిన పనులను వివరించారు. పురపాలక సంఘ సభ్యులు శ్రీ షేక్ దావూద్ వందన సమర్పణ చేశారు.

రూపాయి విలువ తగ్గిస్తూ పాక్ అధ్యక్షుని ఆర్డినెన్స్

న్యూఢిల్లీ, మే 15: రూపాయి విలువను తగ్గించాలన్న పాక్ ప్రభుత్వం నిర్ణయం మే 11 వ తేదీ రాత్రి 8 గంటలనుంచీ అమలులోకి వచ్చేటట్లు చేయడానికి నేడొక ఆర్డినెన్సు జారీ చేశారు. పాకిస్తాన్ రూపాయి విలువ 0.074430 గ్రాముల బంగారానికి సమానమని పాకిస్తాన్ ఆర్థిక శాఖ కార్యదర్శి నేడు పాకిస్తాన్ రేడియోలో తెలియజేశారు.

బస్తీల ఆస్తులపై గరిష్ఠ పరిమితి బిల్లు

కేంద్ర ప్రభుత్వ వాగ్దానం

న్యూఢిల్లీ, మే 15 : బస్తీల ఆస్తులకు గరిష్ఠ పరిమితులు నిర్ణయించే బిల్లును, అందుకు తగిన చట్టం చేసే అధికారాన్ని పార్లమెంటుకు రాష్ట్ర ప్రభుత్వాలు దత్తం చేసిన వెంటనే, ప్రతిపాదించి, ఇందుకు సంబంధించిన తన వాగ్దానాన్ని ప్రభుత్వం నిలబెట్టుకొనగలదని నేడు లోక్‌సభలో పట్టణాభివృద్ధి మంత్రి శ్రీ జగ్. కె. సుబ్రహ్మణ్యం నూతనమూలక సమాధానంలో ప్రకటించారు.

శాసనసభా హక్కుల క్రోడీకరణ పత్రికా స్వాతంత్ర్యానికి భంగం

లోక్‌సభ సభాపతి ధిల్లాన్ వివరణ

బెంగుళూరు, మే 15 : పత్రికా స్వాతంత్ర్యానికి సంబంధించి శాసనసభల హక్కులను క్రోడీకరించడం సాధ్యమే అయినా, పత్రికల స్వేచ్ఛపుట్టుకన్న అది బాధ్యతాయుతం కాదని లోక్‌సభ సభాపతి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ నేడు ఇక్కడ అన్నారు.

పార్లమెంటు లేదా శాసనసభలలో కార్యకలాపాలను గూర్చి వ్రాయడానికి, వాటిని వ్యాఖ్యానించడానికి పత్రికలకు గల హక్కులను క్రోడీకరించినట్లయితే, పత్రికలకు ప్రస్తుతం ఉన్న కొన్ని హక్కులు తగ్గినట్లు అనీ, అట్లాంటి పరిణామాన్ని ప్రాతిపదికగా గల సంప్రదాయం ఇలాంటి హక్కులను చట్టాలకంటే సమర్థవంతంగా పరిరక్షించగలదనీ కూడా ఆయన బెంగుళూరు పత్రికా విలేకరుల గిల్డు సమావేశంలో ప్రసంగిస్తూ వివరించారు.

శాసనసభ హక్కులు కొన్ని స్పష్టంగా లేవనీ, అందువల్ల వాటిని క్రోడీకరించవలసిన అవసరకత కలదనీ అన్నారిస్తూ గల హక్కులు తరచు అంటూ ఉండటం తాము విన్నామనీ, అలాంటి క్రోడీకరణ చేయవలసింది పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు మాత్రమేనన్న విషయం వారు విస్మరించరాదనీ శ్రీ ధిల్లాన్ అన్నారు. పత్రికలకు ధిల్లాన్ అన్నారు.

సంబంధించి తమ హక్కులను క్రోడీకరించకుండవలసి వస్తే, దానివల్ల ఇతర హక్కులు కూడా పరిమితం కావచ్చు కాబట్టి సమాజంలో అన్ని వర్గాల వారిని దృష్టిలో ఉంచుకోవాలని పార్లమెంటు సభ్యులకు ఆయన సలహా ఇచ్చారు.

ఇటీవల కాలంలో పత్రికల పాత్ర చాలా భారకాలంగా సాగిందనీ, శ్రీ ధిల్లాన్ అంగీకరించారు. ఇందుకు కారణం పార్లమెంటులోను, శాసనసభలలోను ప్రతిపక్షం బలం తగ్గిపోవడమేనాక, శాసనసభా కార్యకలాపాలను గూర్చి వ్రాయడం చాలా నున్నితంగా తయారు అయిందనీ, సభ్యులు ప్రతి పల్కు విషయాన్ని పట్టించుకుంటున్నారనీ ఆయన వివరించారు.

తొలుత జర్నలిస్టుగానూ, ఆ తరువాత రాజకీయవాదిగానూ తమ అనుభవాలను గూర్చి మాట్లాడుతూ, తాము పంజాబ్ విధాన సభ సభాపతిగా ఉన్నప్పుడు శాసన సభ్యులు ప్రతి చిన్న విషయాన్ని అంతగా పట్టించుకొనేవారు కారనీ, ఇప్పుడు కొందరు సభ్యులు, సభలో చేయబడిన ప్రసంగాలను గూర్చి పత్రికలలో పడిన దానిని, పడని దానిని పట్టించుకుంటున్నారనీ శ్రీ ధిల్లాన్ అన్నారు.

పంచాయతీలు. స్థానిక సంస్థల నిర్వహణ తీరు పరిశీలన

ఉన్నతస్థాయి సంఘం ఏర్పాటుకు యోచన : లోక్‌సభలో మంత్రి షేర్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 15 : దేశంలో పంచాయతీలు, స్థానిక సంస్థల నిర్వహణ తీరును పరిశీలించేందుకు ప్రభుత్వము త్వరలో ఉన్నత స్థాయి సంఘం ఏర్పాటు చేయాలని తలపెట్టిందని కేంద్ర వ్యవసాయ, సమాజాభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ షేర్‌సింగ్ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

పంచాయితీలు, స్థానిక సంస్థలకు విడిగా ఎన్నికల సంఘం ఏర్పాటు చేయాలని శ్రీ విభూతిమిశ్రా చేసిన సూచనను మంత్రి తిరస్కరిస్తూ, అది ఆచరణ సాధ్యం కాదన్నారు.

ఈ సంస్థలలో జరుగుతున్న అక్రమాలను గురించి, వివిధ రాజకీయ పక్షాలు ఒప్పందం ద్వారా పరిష్కరించాలని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

అంతకుముందు, కొన్ని సంవత్సరాలుగా పెక్కు రాష్ట్రాలలో పంచాయితీలకు ఎన్నికలు జరగడం లేదని, శ్రీ ఎం. సి. దోగా తదితరులు ఫిర్యాదులు చేశారు. దీని ఫలితంగా ప్రజాస్వామ్యం పునాదులు దెబ్బతింటున్నవన్నారు.

కొన్ని రాష్ట్రాలలో ఎన్నికలు జరుగలేదని మంత్రి అంగీకరిస్తూ, ఉత్తర ప్రదేశ్‌లో ఈ నెలలో ఎన్నికలు జరుగుతున్నవన్నారు.

ఒకినావా జపాన్‌కు అప్పగింత

టోక్యో, మే 15: ఒకినావా దీవిని ఆసియా పసిఫిక్ సమీపాన జపాన్‌కు అప్పగించింది. ఈ దీవిని గత 27 సంవత్సరాలుగా అమెరికాకు అధీనత్వం వున్నది. ఒకినావాను జపాన్‌కు అప్పగించే ఒప్పందాన్ని జపాన్ ప్రధాని సాటో చేసిన వాగ్దానం నేడు నెరవేరింది. ఆయన ఏడేండ్ల పాలనలో ఇది సఫల సమ్మేళనంలాంటిది శ్రీ సాటో నేడు మరణించగా దీని వివరణ చేస్తున్నారు.

ముగ్గురు పాక్ యుద్ధ ఖైదీలు తిరిగి అరెస్టు

లక్నో, మే 15 : ఫతేఘర్ శిబిరం నుండి పరారయిన ముగ్గురు పాకిస్తాన్ యుద్ధ ఖయిదీలను నేటి ఉదయం తిరిగి పట్టుకున్నారు. ఫరక్కాబాద్— షజెహాన్ బారెక్స్ రోడ్డు వద్ద సైనిక కుక్కల తోడ్పాటుతో వారిని పట్టుకున్నారు.

ప్రముఖుల ప్రశంసలు

ఎన్నిసార్లు వినినా తనివి తీరనిది శ్రీరాముని దివ్యకథ ఎన్నిసార్లు చూసినా తనివితీరని చిత్రం శ్రీ లక్ష్మీ ఎంటర్ ప్రైజెస్‌వారు కన్నుల పండుగగా పంచరంగులలో నిర్మించిన సంపూర్ణ రామాయణం ఇప్పటికి నేను మూడు సార్లు చూశాను. అవకాశం లభిస్తే ఇంకోసారి కూడా చూడాలనే ఆకాంక్ష. చిత్రం చూస్తున్నంత సేపూ రామాయణకథ కళ్ళముందు జరుగుతున్న అనుభూతి పొందాము.

సావిత్రి గణేశ్.
(సినినటి, దర్శక నిర్మాత)

లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్
సంపూర్ణరామాయణము
అద్భుత కలరు
లక్ష్మీ పిలింస్



రైతు సోదరులారా!
అధిక పంట! అధిక లాభం!
అత్యధికమైన పోషక పదార్థాలు
తగు పాళ్లతో, ఆదా చేకూర్చేలా
సరిక్రొత్త
గ్రోమోర్ ఎన్.పి.కె. 14-35-14

అన్ని పైరులకు అనువైనది. ఎరువు నిమిత్తం చేసే ప్రతి రూపాయి ఖర్చుకు అధికంగా పోషక పదార్థాలను అందించేది. చిన్న చిన్న గుళ్లగావుండి పొలంలో చల్లటానికి బహు వీలుగా వుండేది. రవాణా నిల్వల విషయంలో ఆదా చేకూర్చేది.

లాభకారి గ్రోమోర్ ఎన్.పి.కె. 14-35-14

కూరగాయలు, పండ్లు, పూలు, అపరిమితమైన, వేరుశెనగ వంటి పైరులు, మిర్చి, పొగాకు, బంగాళదుంప, కొన్ని దేశవాళీ వరి రకములు, మరియు ప్రత్తి, చెరుకు గింజల పైరులకు సాటిలేని మేటి ఎరువు ఈ క్రొత్త గ్రోమోర్ ఎన్.పి.కె. 14-35-14.

ఇతర వివరములకు మీకు దగ్గరలోనున్న కోరమాండల్/ డీలర్ ప్రతినిధులను సంప్రదించండి.

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, వరోసీదేవి రోడ్, సికింద్రాబాద్-3

చేనుకు చేవ, రైతుకు రొఖ్ఖం — గ్రోమోర్

AIYARS-CF. 369 TL

ఖాదీబోర్డు అధ్యక్షుడు శ్రీ రామచంద్రారెడ్డి

హైదరాబాద్, మే 15: ఖాదీ గ్రామీణ పరిశ్రమల సంఘం అధ్యక్షులుగా నియమితులయిన శ్రీ కె. రామచంద్రారెడ్డి నహబూబ్‌నగర్ జిల్లాకు చెందినవారు. పరిశ్రమ వ్యవసాయం కుటుంబం. చిన్న వయస్సులోనే ఆంధ్ర మహాసభ స్వచ్ఛంద సేవకులుగా పని చేశారు. రజాకార్ల కాలంలో పూనా సమీపంలో గల శరణార్థుల శిబిరానికి బాధ్యత స్వీకరించారు. పోలీసు చర్య తదుపరి నాగర్‌కర్నూలు తాలూకా అధ్యక్షులుగా ఎన్నికయారు. మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. 1945 నుండి హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం సభ్యులుగానూ, ఎ.ఐ.సి.సి. సభ్యులుగానూ వ్యవహరిస్తున్నారు. 1958 లో ఆంధ్రప్రదేశ్ శాసన సంపత్తి సభ్యులుగా మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల నియోజక వర్గం నుండి శ్రీ రామచంద్రారెడ్డి ఎన్నికయారు. మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ మొదటి అధ్యక్షులుగా ఎన్నికయారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్యాభివృద్ధి జిల్లా పరిషత్ అధ్యక్షులుగా శ్రీ రామచంద్రారెడ్డి విశేష సేవ చేశారు. పాఠశాల కళాశాల నిర్వాహక విద్యా సంఘం అధ్యక్షులు. పాఠశాలలో వోరియంటల్ కళాశాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మధ్యనే మూడు గ్రామం యువులు పెద్ద విద్యాకేంద్రమైనది. 1066 లో తెలంగాణా మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల నియోజక వర్గం నుండి ఆయన శాసనమండలికి ఎన్నికయారు. శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్‌గా వ్యవహరించారు.

శ్రీ రామచంద్రారెడ్డి మంచి వక్త. సంఘ సేవకుడు. సౌమ్యస్వభావులు సరళస్వభావులు.

రాష్ట్ర గవర్నరు శ్రీ బండారి వేంకటయ్య శ్రీ కె. రామచంద్రారెడ్డిని ఖాదీ గ్రామీణ పరిశ్రమల సంఘం అధ్యక్షులుగా నియమించారు.

శ్రీ ఇస్మాయిల్ పర్యటన కార్యక్రమం రద్దు

(ఆంధ్రపత్రిక స్వతినిధి)

హైదరాబాద్, మే 15: కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో తమ పర్యటన రద్దు చేసుకున్నట్లు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ఇవాళ సాయంత్రం ఇక్కడ ప్రకటించారు.

తాను ఢిల్లీ వెడుతున్న మాటలంగా పై జిల్లాల్లో పర్యటన ప్రస్తుతం రద్దు చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

గంటల పంచాంగం

శ్రీ పరీధావి సం. నిజ వైశాఖ శుద్ధ. చవితి
1972వ సం. మే 16 మంగళవారం
సూ: శుద్ధ చవితి: రా. 9.01, ఆర్ద్ర: రా. 8.22, వర్జ్యం: ఉ. 5.49 మొదలు 7.19 వరకు.

1972వ సం. మే 17 బుధవారం
సూ: శు. పంచమి: సా. 7.22, పునర్వసు: సా. 7.29, వర్జ్యం: ఉ. 7.55 మొదలు 9.27 వరకు. రా. 3.27, మొదలు 5.03 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరయ్య యప్రియము తన మనంబునకగు దా
నొరులకు మి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములు కెల్లన్
(మహాభారతము)

శ్రీ శుభకృత్ సం. నిజ వైశాఖ శుద్ధ. చవితి
మంగళవారం

కొత్త కాంగ్రెసు చర్చలు: ఆలోచనలు

—:o:—

కొత్త కాంగ్రెసు ఇప్పుడు పరిమితుల సంస్కరణలను గురించి విస్తృతంగా ఆలోచిస్తున్నది. ఢిల్లీలో ఈ ఆలోచనలను కాంగ్రెసు ముఖ్యమంత్రులు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుల సమావేశాలు జరిగి ముగిసాయి. అచ్చటి చర్చల వలన కురిసినట్లు చెప్పబడుతున్న అంగీకారాల వలన—అసలు అంతర్గత వివాదాలు సమసిపోయినట్లు కన్పించడం లేదు. అంతేగాక ఈ వ్యవసాయ భూములపై ఈ రెండో వరుస పరిమితులు ఏ విధంగా ఉండాలి, ఎంతకు ఉండాలి అన్న సమస్య ఇంకా సరిగ్గా తేలలేదు. వ్యవసాయ భూముల గరిష్ట పరిమితిని ఎంతవరకు తగ్గించాలో ఆ చర్చలలో తేలక ఒక ఉపసంఘాన్ని కొత్త కాంగ్రెసు వారు వేసుకున్నారు. దానిని సుబ్రహ్మణ్యం ఉప సంఘంగా ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు పేర్కొన్నారు. ఆ ఉప సంఘం ఈ పరిమితుల తగ్గింపు విషయంలో మార్గదర్శక సూత్రాలను రూపొందిస్తుందవి, ఆ సూత్రాలను బట్టి నిర్ణయాలు జరగగలవని గూడా ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ విషయంలో ఇట్లా కొత్త కాంగ్రెసువారు మళ్ళ గుళ్ళాలు పడటానికి కారణం ఉన్నదని పిస్తోంది. ఇప్పుడు ఈ కాంగ్రెసు వారి ఈ ఆలోచనలో ఉన్న పల్లం 10-18ఎకరాల పరిమితి పద్ధతికి, మెట్ట 25-52 ఎకరాల పరిమితి పద్ధతికి, అక్కడ ఏవిధమైన హేతు విహిత ప్రాతిపదికగాని లేదు. ఈ విషయాన్ని జనసంఘం అధ్యక్షుడు శ్రీ వాజపేయీ సవిమర్శకంగా ప్రదర్శించారు. కొత్త కాంగ్రెసు వారు చెబుతున్న హేతువులు భూమికి సంబంధించినవిగా ఉండటంలేదు. కొంచెం అంతరిక్ష యాత్ర చేస్తున్నట్లుగా ఉన్నాయి. కుటుంబానికి ఎవి కనుతపు గరిష్ట పరిమితిని నిర్ణయిస్తున్నప్పుడు అది ఆ కుటుంబం సుష్ట బ్రతుకుకు సరిపోయేదిగా ఉండాలి. అట్లా దానికి ఆర్థిక ప్రాతిపదిక చేకూర్చాలి. కానిపక్షంలో వ్యవసాయము చెడుకుంది; పరిమితులు మతులు చెరిచేస్తాయి. ఈ విషయాన్ని కొత్తకాంగ్రెసువారు గ్రహించినట్లు కన్పించడంలేదు. అకించిత్కరపు పంపిణీయే సోషలిజం అన్న దృష్టి బలమై ఉన్నప్పుడు అక్కడి ఇంకో ఆలోచన చేరడమే కష్టంగా ఉంది.

ఈలోగా కొన్ని సమస్యలు పుడుతున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఇవి వ్యవసాయదారులలో ముసలం రేగింపుతున్నాయి. ఇప్పుడు గరిష్ట పరిమితి 10 ఎకరాల సల్ము, 25 ఎకరాల మెట్ట భూవసతులకు పైబడిన భూములను ముట్టుకోరాదని చెబుతున్నది. ఈ ఆర్డినెన్స్ తరువాత ఎప్పుడో బిల్లు వస్తుందని చెబుతున్నారు. ఆ బిల్లుకు ఇంకా ముహూర్తం పెట్టలేదు. ప్రస్తుతం కాలపు శాసనసభ సమావేశంలో రావడం భాయం అని అంటున్నారు. ఈలోగా వ్యవసాయపు పనులు జరగవలసి ఉంటున్నాయి. ఇప్పుడు వ్యవసాయదారులు కొందరిలో కలుగుతున్న అనుమానం తీరు ఇట్లా ఉంటున్నట్లు కన్పిస్తున్నది. ఆ ఆర్డినెన్స్‌లో చెప్పిన పరిమితులకు మించి ఒక వ్యవసాయదారునకు భూమి ఉన్నట్లయితే ఆ భూమిలో ఆ వ్యవసాయదారుడు సేద్యం చేయవచ్చా? చేయరాదా? ఎట్లా గూడా ఆ పరిమితి పైది మిగులు భూమి అయిపోతుంది గనుక వ్యవసాయం చేసి ప్రయోజనం ఏమిటి? తరువాత మొదలైన అనుమానాలు వ్యవసాయ దారులకు కలుగుతున్నట్లు కన్పిస్తున్నది. కాబట్టి ఇచ్చట ప్రభుత్వం ఈ రకమైన మానసిక క్లేశాలను నివారించవలసిన అవసరం కన్పిస్తున్నది. నిజానికి ఇట్లా ఉన్నట్లు చెప్పబడుతున్న సందేహాదికాలు మానసికమైనటువంటి దీనిని త్వరలో తీర్చకపోతే అది ఒక విధమైన మానసిక బాధగా వ్యవసాయదారీ లోకంలో పాతుకుపోతుంది.

ఇటువంటి విషయాలను చూస్తూ ఉండగా భూమి సంస్కరణల విషయంలో విస్పష్టమైన భావము, భావనలు లేక పట్టితొందరపడటము, ఇతరులను తొందర పెట్టడము వలన కలిగే పరిణామాల స్వరూపం ఎట్లా ఉంటుందో గోచరం అవుతుంది.

ఇప్పటికే వ్యవసాయ రంగంలో పెట్టుబడులు పెట్టడం దరహం మీద తగ్గినట్లు ఆ వ్యవసాయ రంగ అభిజ్ఞులు తెలుపుతున్నారు. ఇందుకు ఈ సంస్కరణల చర్చల వల్ల ఏర్పడుతున్న డోలాయమాన వాతావరణం ఒక కారణం అని గూడా అంటున్నారు. ఇంకో కారణం వ్యవసాయ ధరల నిర్ణయం వ్యవహారం వంటి వానిని వారు పేర్కొంటున్నారు. కాబట్టి భూమి సంస్కర్తలు ఇటు విషయాలను మనస్సులో పెట్టుకొని, తమ మనస్సులను త్వరితగతిని నిష్కర్ష చేసుకోవలసిన అవసరం కన్పిస్తున్నది.

టీచర్ల ఉద్యోగ పరిస్థితులు

(1 వ పేజీ తరువాయి)

లోనుకాదు. మీ సమస్యలను మీరు కూలంకషంగా చర్చించి ఉద్యమానికి ప్రక్రియపైన నిర్మాణాత్మకమైన రూపం యివ్వండి. ఇతరుల సమస్యల జోలికి పోకండి. ఎక్కువ కాలం ఉద్యోగభద్రత నిర్వహణలో గడుపుట పాటుంతటా మీకు కానవస్తున్నది. దాని రక్షణకి అవసరమైన భావి నాయకులను తయారు చేసే మీరు దేశానికి ఆంతరమైన పనివాలు"

అయితే తమ ప్రసంగంలో మోడల్ పాఠశాలలు ఏర్పాటు ప్రతిపాదన ప్రస్తావించి ఏ ఒకటో రెండో మోడల్ స్కూళ్ళుపెట్టి లాభం లేదు. అన్ని పాఠశాలలు "మోడల్ స్కూళ్ళు "కావాలి. అందరు విద్యార్థులకు మంచి విద్యావకాశాలుండాలి అని సూచించారు. కాన్వెంటు పాఠశాలలపై మోజు తగ్గే రీతిగా మన పాఠశాలలు కూడా తయారవ్వాలి. మన ప్రాచీన గురుకుల విద్య అవున్నత్యపుస్థాయిని అందుకోవాలి అని పేర్కొనారు.

"విద్యకు రు. 75 కోట్లకు పైబడి వ్యయం జరుగుతున్నది. దూబరా ఎక్కువ కానవస్తున్నది. సంఖ్య పెరిగినంతగా విద్యా ప్రమాణం కూడా పెరగటం లేదు. ప్రజలకు అవసరమైన విద్యను అందించాలి" అని పేర్కొన్నారు.

తరువాత ఆయన రజతోత్సవ సభల సావనీర్‌ను ఆవిష్కరించారు.

తొలుత ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి, ఎం. ఎల్. సి. అయిన శ్రీ సింగరాజు రామకృష్ణయ్య ముఖ్య అతిథులను పరిచయం చేసి మద్రాసు, పశ్చిమబెంగాల్, తెలంగాణా నుంచి ఎన్నిన ప్రతినిధివర్గాలకు స్వాగతం చెప్పారు.

శ్రీ తెలంగాణా అండ్ ప్రయివేట్ టీచర్స్ గిల్డు అధ్యక్షులు శ్రీ కె. వి. అయ్యర్, అఖిల బెంగాల్ ప్రాథమికోపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ సుశీల్ దేవదాసులు ప్రసంగించారు.

ఉదయం సమావేశాలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 50 మంది స్త్రీ ప్రతినిధులు సహా 1500 మంది ప్రతినిధులు హాజరైనారు. మద్రాసు నుంచి ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలిమెంటరీ స్కూల్ టీచర్స్ కార్యదర్శి శ్రీ వై. వి. సుబ్బారావు అధ్యక్షత ఒక ప్రతినిధివర్గం సభలకు హాజరవుతున్నది. ఇంకా అయిదారు వందల మంది ప్రతినిధులు రానున్నారని ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎం. బాలకృష్ణమ్మ చెప్పారు.

—:o:—

రాజమండ్రిలో విశ్వవికాస్ పక్షపత్రిక

రాజమండ్రి, మే 15 : శ్రీ సాదనాల ప్రేమనాథ్ సంపాదకుడుగా శ్రీ కొవ్విడి లింగరాజు ప్రధాన సంపాదకులుగా విశ్వవికాస్ సాహిత్య సాంఘిక రాజకీయ ప్రచురణ లుండే తెలుగు, పక్షపత్రిక శ్రీరామనవమి పర్వదినాన ఇక్కడ, విక్రమ హోలులో స్వామి స్వయప్రకాశ ఉదాసీన్ అధ్యక్షతను, జరిగిన పౌర సభలో విడుదల చేయబడింది.

పత్రిక ప్రచురణ ఆకాంక్ష లుంచిన ఆశయాలు వివరిస్తూ శ్రీ ప్రేమనాథ్ స్వాగతం చెప్పారు.

చిన్న పత్రికల ప్రచురణలో దైనందిన ఏర్పడే సమస్యలూ ఆర్థిక పరమైన చిక్కులు వివరించి శ్రీ కొవ్విడి లింగరాజ అట్టివి, అధిగమిస్తూ ఈ పత్రిక విశ్వ వికాసమిచ్చే సేవచేయగలదనే విశ్వాసం వెలిబుచ్చారు.

డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు శ్రీ పురాణపండా రాధాకృష్ణమూర్తి శ్రీ ఎమ్. వి. కౌరి (రెడ్‌సార్ సంపాదకుడు) శ్రీ పాలాటి అప్పారావు (ఆంధ్ర జనత ప్రతినిధి) పత్రిక ప్రజాభిమానమూ ఆదరణ సంతరించుకుంటూ చిరకాలము ప్రజాసేవ చేయాలని కోరుతూ ప్రసంగించారు. (స్వ. వి)

నెలసరి నికరాదాయంపై కమతాల పరిమితి

ఏలూరు తాలూకా రైతుల సమావేశం తీర్మానం

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, మే 15 : భూకమతాలపై నెలసరి నికరాదాయం రు. 1500 ఉండ దన్న ప్రాతిపదికగా తీసుకుని భూపరిమితి విధించాలని, గ్రామీణ, పట్టణ ఆస్తులపై పరిమితి అస్తి విలువను బట్టి ఒకే విధంగా ఉండాలని ఇచ్చట జరిగిన ఏలూరు తాలూకా రైతు సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించబడింది.

డాక్టరు వి. గోపాలకృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, సీటిపారుదల సౌకర్యం, భూసారములను బట్టి, వేర్వేరు ప్రాంతాలలో భూములకు గల వ్యత్యాసాలను దృష్టిలో ఉంచుకొని భూగరిష్ఠ పరిమితి నిర్ధారించి జరపాలని కూడా తీర్మానించారు.

సమావేశంలోని అన్ని వర్గాల ప్రజలకు నికరాదాయం విషయంలో కూడా గరిష్ఠ పరిమితి విధించబడాలని కూడా ఈ సమావేశంలో కోరారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో పారిశ్రామిక వికేంద్రీకరణ జరగడం ద్వారా గ్రామీణులకు ఉపాధి సౌకర్యాలు కల్పించబడాలని కూడా పిలుపు తీర్మానించారు.

ఈ పరిమితులు విధించే కూడా జరుగుచేయబడిన మాటమీదనే ఆయిలూరి రాగా లని కూడా కోరారు. తాలూకాలోని పలు ప్రాంతాలనుండి రైతులు ఈ సమావేశములో పాల్గొన్నారు. (స్వ. వి.)

భీమవరంలో

భీమవరం, మే 15 : పశ్చిమగోదావరి జిల్లా పశ్చిమ భూగరిష్ఠ పరిమితికి మించిన భూస్వాముల మహాసభ భీమవరంలో జరిగింది. సభకు శ్రీ దంతులూరి రామరాజు లధ్యక్షత వహించారు. సభకు బల్లారీ నలు ప్రాంతములనుండి భూస్వాములు హాజరయారు.

శ్రీయుతులు వి. వి. సామరాజు, గొట్టుముక్కల సీతారామభద్రరాజు, అయ్యగారిరట్టాబి రాజారావు, ముప్పాళ్ళ వారు ప్రసంగించారు. ఏ విధముగానైనా సరే ప్రభుత్వము శాసన సభలో పెట్టబోయే భూగరిష్ఠ పరిమితి బిల్లు ప్రవేశపెట్టకుండా ప్రభుత్వం మీద ఒత్తిడి తేసుకురావాలన్నారు.

ఈ బిల్లు విషయములో గ్రామ పంచాయితీ నిర్ణయం నుండి అధికారముపోయిన పై స్థర్యుల వరకు అందోళన జరపాలని నిర్ణయించారు.

కౌతరం సహకార సంఘం

పాలకవర్గం

కృష్ణాతరం, మే 15 : గుడివాడ తాలూకా కృష్ణాతరం సహకార సంఘం పాలకవర్గం జైశ్రీ కృష్ణగా ఈ క్రింది వారు పోటీ లేకుండా ఎన్నికయారు :

శ్రీయుతులు కనూరి రాజేంద్రప్రసాద రావు, పోలిపల్లి శ్రీ రంగారావు, బొబ్బా వెంకట సుబ్బారావు, పక్షపూడి వెంకట సోమేశ్వరరావు, బొబ్బా సుధాకరరావు, పుల్లాల ఆర్జునుడు, బుర్రు వెంకటరెడ్డి, పల్లె వెంకటేశ్వరరావు.

శ్రీ బొబ్బా వెంకట నరసింహారావు అధ్యక్షులుగాను, శ్రీ సామగాని వెంకటప్పయ్య ఉపాధ్యక్షులుగాను ఎన్నికయ్యారు.

రాజకీయ వ్యాఖ్యానం

టిట్వాల్ ఉదంతం: అధినాయక సమావేశం

ఇటీవలి టిట్వాల్‌లో పాకిస్తానీలు దాడి జరిపినప్పటికీ, శ్రీమతి గాంధీ, శ్రీ భుట్టోల మధ్య అధినాయక సమావేశం జరిగే అవకాశాలున్నై, శ్రీ ధర్ ముంబై నుండి రాగానే ఎంత జాగ్రత్తగా ఆశాభావాన్ని ప్రకటిస్తూ సందేహం వేసారో అంతటి జాగ్రత్తతో కూడిన ఆశాభావం ప్రస్తుతం న్యూఢిల్లీలో కనబడుతున్నది. టిట్వాల్‌లో పాకిస్తానీలు జరిపిన దాడులు ప్రజలలో ఎటువంటి వ్యతిరేక భావాన్ని కలిగిస్తాయో భారత ప్రభుత్వానికి తెలుసును. అయినప్పటికీ అధినాయక సమావేశం విషయంలో ప్రభుత్వం తన ప్రాథమిక వైఖరిని మార్చుకోలేదు. అధినాయక సమావేశం జరిగే సావకాశంపై దెబ్బతీయగల ఎటువంటి పరిణామం ఏర్పడినా ఆ పరిణామం గురించి అతిగా మాట్లాడకూడదని, ఆ పరిణామం ప్రాధాన్యతను గౌరవంతలు కొండంతలు చేయకూడదని ప్రభుత్వం తీర్మానించుకున్నది. భారత్ టిట్వాల్ ఉదంతాన్ని, అధినాయక సమావేశంలో ముడిపెట్టదలచుకోలేదని రక్షణమంత్రి లోక్‌సభలో నిజమే చెప్పారంటే అందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ వైఖరే కారణం. అధినాయక సమావేశాన్ని జాప్యం చేయగల కొన్ని పరిణామాలపై వ్యాఖ్యానించడానికి కాని, అవకారత్యా అసంతృప్తిని ప్రకటించడానికి కాని న్యూఢిల్లీలోని అధికారులు ఎంతో అయిష్టాన్ని చూపిస్తున్నారన్న కూడా ఇదే కారణం.

శ్రీ ధర్ ముంబై సంభాషణలను విజయవంతంగా నిర్వహించుకుని వచ్చారు. అది వాస్తవంగానూ ఆయన రాజనీతికి విజయం. శ్రీ భుట్టోలో ముఖాముఖి సమావేశం కావడానికి ఆయన చొరవ తీసుకుని ఉండకపోతే అధికారుల మొండి వైఖరివల్ల ముంబై సంభాషణలు విఫలమైపోయి ఉండేవే. శ్రీ భుట్టో అనుకూలంగా ఉన్నట్లు శ్రీ ధర్ తెలుపుకోగానే అధినాయక సమావేశానికి ఏర్పాటులు తయారు చేయడం, సమావేశం ఎక్కడ జరగాలి, ఎప్పుడు జరగాలి అనే విషయాలను తేల్చుకోవడం తేలికైంది. తాత్కాలిక తేదీలను నిర్ణయించుకోవడం కూడా సాధ్యమైంది. పట్నాపోలు పేసుకోవడానికి ఉభయనాయకులకు తగినంత వ్యవధి ఇవ్వడానికి నాలుగు వారాల వ్యవధి సరిపోతుందని భావింపబడింది. ఉభయ పక్షాలు తీర్మానపట్టి తేదీలను నికరం చేయడానికి లోబడి అధినాయక సమావేశం న్యూఢిల్లీలో మే ఆఖరువారంలో కాని జూన్ ప్రారంభంలో కాని జరుగుతుందని సమితి ప్రకటన సూచించింది. శ్రీ భుట్టో స్వయంగా జోక్యం కలిగించుకోవడం వల్ల ముంబై చర్చలు విజయవంతం కావడం సంభవించింది కాబట్టి అధినాయక సమావేశం జరిగే అవకాశాలపై శ్రీ ధర్ జాగ్రత్తతో కూడిన ఆశాభావాన్ని, ఏదో ఒక ఆశాభావాన్ని వెలిబుచ్చుటం సమర్థనీయంగానే ఉన్నట్టు కనిపిస్తున్నది.

శ్రీ భుట్టో దోరణి ఏ కక్షణంలో ఎలా ఉంటుందో ఎవరూ చెప్పుకోలేరు. అందువల్లనే భారత్ వేసుకుంటున్న లెక్కలు తరచు తప్పే పోతున్నాయి. ముంబై చర్చలు పశ్చిమపాకిస్తాన్ సాధించినప్పటికీ భారత్ భయపడుతూనే వచ్చింది. శ్రీ భుట్టో సమిష్టి ప్రకటనలో మాదించబడిన ప్రకారం నడుచుకుంటారని భారత్ ఆశించింది. అధినాయక సమావేశానికి ఏ తేదీలు నిశ్చయించినా భారత్ చకచకా లెక్కలు కట్టుకుంటున్నది. పార్లమెంటు సమావేశాలు మే 31వ వరకు కొనసాగుతాయి. ముంబై చర్చలకు పాలా రోజులముందే ఏ.కె.సి.సి. సమావేశానికి జూన్ 1, 2 తేదీలను నిర్ణయించుకోవడం జరిగింది. అందువల్ల జూన్ రెండు తేదీలోగా అధినాయక సమావేశానికి వీలుకాదు. ఇలా ఆలోచించుకుని జూన్ 4, 7 తేదీల మధ్య ఏదోక్కటైనా శ్రీమతి గాంధీకి వీలుగా ఉంటుందని శ్రీ భుట్టోకు తెలియజేయడం జరిగింది.

* * *

భారత్ భయపడుతున్నట్టుగానే, భారత్ పంపిన సర్వమూనం తనకు అందకముందే శ్రీ భుట్టో మే 29వ తేదీ నుండి తాను పన్నెండు రోజులు పశ్చిమఆసియాలో పర్యటించాలనుకుంటున్నట్టు ప్రకటించి పర్యటనకి తారుమారు చేశారు. జూన్ 10వ తేదీ వరకు అయన పశ్చిమఆసియా పర్యటనలో ఉంటారు కాబట్టి, శ్రీమతి గాంధీ కూడా జూన్ మధ్య ప్రాంతంలో విదేశీ పర్యటనకు వెళ్తారు కాబట్టి జూన్ ఆఖరివారంలోగా అధినాయక సమావేశం జరిగే సావకాశం కనబడదు. ఉభయులకు వీలైన కొత్త తేదీలను నిర్ణయించుకోవడానికి ముందు పరస్పరం ఎన్నో ఉత్తరప్రత్యుత్తరాలను సంపులోపలనే ఉంటుందని భావిస్తున్నారు. ఊసరవెల్లిలా రంగులు మారుస్తుండే శ్రీ భుట్టోతో వ్యవహరించడం ఎంతకష్టమో భారత్ అనుభవ పూర్వకంగా నేర్చుకున్నది కాబట్టి అధినాయక సమావేశం ఎప్పుడు జరుగుతుందో ఊహించిచెప్పడానికి కూడా సంకోచిస్తున్నారు.

పరిస్థితులు ఈ విధంగా పరిణమించడం భారత్‌కు నిరాశాన్ని, ఆశాభంగాన్ని కలిగిస్తున్నది. అయితే పాకిస్తానుతో చర్చలు జరపడానికి తాను చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు భారత్ స్పష్టంగా నిరూపించింది. ఆ విషయం కొంత సంతృప్తిని కలిగిస్తున్నది. శాంతిసంభాషణలకు భారత్ చొరవ తీసుకున్నది. భారత్ తన దూతగా సంభాషణా చాతుర్యం కల వ్యక్తిని ఎన్నుకున్నది. ఆయనకు సంభాషణల విషయంలో స్వేచ్ఛ నిచ్చింది. ముందు షరతులేవీ లేకుండా చర్చలు జరగాలని స్పష్టం చేసింది. ముంబేలో, తర్వాత ఇస్లామాబాద్‌లో శ్రీ ధర్ సంభాషణలు నడిపించిన తీరు, యుద్ధంలో గెలుపొందిన కారణంగా భారత్ పాకిస్తానుపై పత్తిడి తెస్తున్నదనే అభిప్రాయానికి ఎంత మాత్రం ఆస్కారాన్ని కలిగించలేదు. ఇస్లామాబాదుకు ఇష్టంలేని అంశాలపై భారత్ పట్టుదల చూపించలేదు. భారత్—పాకిస్తాను సంబంధాలను తిరిగి మామూలు స్థితికి తేవడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించడానికి ప్రాధాన్యం ఇవ్వబడింది.

అధినాయక సమావేశానికి శ్రీ భుట్టో అనుమతితోనే ఒక సమయాన్ని నిర్ణయించడం జరిగింది. సరిగా ఆ సమయంలోనే విదేశీ పర్యటన జరపడానికి ఆయన నిర్ణయించుకోవడం భారత్‌కు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. శ్రీ భుట్టో నిర్ణయానికి అనేక కారణాలను చెబుతున్నారు. పరిస్థితుల ప్రాబల్యంవల్ల శ్రీ భుట్టో బంగ్లాదేశ్‌ను గుర్తించవలసిన పరిస్థితి ముందుకు తీసుకువస్తున్నదని కొందరు అంటున్నారు. శ్రీ భుట్టో తన పలుకుబడిని ఉపయోగించి పశ్చిమ ఆసియా రాజ్యాలు బంగ్లాదేశ్‌ను గుర్తించకుండా అడ్డుకున్నారు. అందువల్ల ఆయన ఇప్పుడు ఆ రాజ్యాలతో సంప్రతించకుండా ఏకపక్షనిర్ణయంగా తన వైఖరిని మార్చుకుంటారని అనుకోలేం. ఆయన బహిరంగంగా ఎటువంటి ప్రకటనలు చేసినప్పటికీ, యుద్ధ కైదీలను స్వదేశానికి రప్పించుకోవాలని ఆశించే పక్షంలో ఇంత బాంగ్లాదేశ్‌ను గుర్తించకపోతే లాభంలేదని ఆయన గ్రహించుకుని ఉండవచ్చును. యుద్ధ కైదీలను సమస్యకు ఆయన తొలి ప్రాధాన్యత ఇస్తున్నారు కాబట్టి, బంగ్లాదేశ్‌ను గుర్తించకుండా యుద్ధకైదీలను రప్పించుకోవడం సాధ్యంకాకపోవచ్చును కాబట్టి, పశ్చిమ నాగరికోపలబ్ధిని తన మిత్రులకు చెప్పడానికి ఆయన పశ్చిమ ఆసియా పర్యటనను ఆలోపెట్టి ఉండవచ్చును.

* * *

ఈ సిద్ధాంతాన్ని కొట్టివేయవచ్చు. పశ్చిమ ఆసియా దేశాలలో బంగ్లాదేశ్ పట్ల కోధావేశాలు తగ్గాయని

శ్రీ ఎస్. విశ్వం

భావించబడుతున్నది. పశ్చిమఆసియాలోని కొన్ని దేశాలు తాము త్వరలో బంగ్లాదేశ్‌ను గుర్తించవచ్చునని బహిరంగంగా సూచించాయి. ఉదాహరణకు కైరోలో పీపుల్ ప్రభుత్వ నాయకులు ప్రాథమిక ఇబ్బందులు తొలగి పోయాయంటూ వ్యాఖ్యానించారు. అదీగాకుండా శ్రీ భుట్టో ఎదుర్కొంటున్న అంతరంగిక రాజకీయ పరిస్థితులను గురించి మిగతా ప్రపంచానికి తెలిసినంతగా పశ్చిమ ఆసియా రాజ్యాలకు కూడా తెలుసును. తాము బంగ్లాదేశ్‌ను గుర్తించడం శ్రీ భుట్టో ఈ కష్టాలను గట్టెక్కడానికి పాయపడితే అని ఆ పని చేయడానికి సమాయత్తంగానే ఉంటాయి. ఏది ఏమైనా శ్రీ భుట్టో స్వయంగా ఆ దేశాలకు సందర్భించి వివరించటం అవసరమని, తమకున్న మార్గాలన్నీ మూసుకు పోతున్నట్టు నచ్చిచెప్పడం ఒక్కటే ఆయన ధ్యేయం అయిన పక్షంలో ఆయన ఆ దేశాలకు వెళ్లకుండా పూరుకోవచ్చునని భావిస్తున్నారు. ఆయన అలావెళ్ళడం అనివార్యమే అయితే ముంబై సంభాషణలు ఆశాజ్యోతి తేదీ, అధినాయక సమావేశానికి సూచించబడిన తేదీలపట్ల ఆ పర్యటనలను ఏర్పాటు చేసుకుని ఉండవచ్చును. ఈ రకంగా వాడిస్తున్న వారు శ్రీ భుట్టో తన పర్యటనకు కారాలని ఇటువంటి తేదీలను నిర్ణయించుకోవడం అధినాయక సమావేశం గురించి ఆయనకు ఫువరాలోపల కలిగినట్టు సూచిస్తున్నదని అంటున్నారు. ఇదివరలో ఆయన ప్రాథమిక చర్చలు కూడ లేకుండా అధినాయక సమావేశాన్ని జరుపుకోవాలన్నారు. ఆయన ఉద్దేశాలు ఏమైనప్పటికీ, పాకిస్తాను అధ్యక్షుడు భారత్, పాకిస్తాను సంబంధాలను బాగుపరిచే ప్రయత్నాలకు తాత్కాలికమైన అవరోధాన్ని కలిగించారన్న మాట మాత్రం నిజం.

దురదృష్టవశాత్తు, ఇంచుమించు శ్రీ భుట్టో తన పర్యటన గురించి ప్రకటించిన సమయంలోనే టిట్వాల్‌లో ఉన్నట్టుండి పాకిస్తానీలు దాడి జరపడంతో ఇస్లామాబాదు ఉద్దేశాలను గురించి మళ్ళీ అనుమానించవలసిన వాతావరణం ఏర్పడింది. శ్రీ భుట్టో పశ్చిమ విరుద్ధనైజాకి టిట్వాల్ ఉదంతం పట్ల ఆయన మాదించిన వైఖరి మరొక ఉదాహరణం. టిట్వాల్ సంఘటన అప్రధాన విషయం అని ఆయన త్రోసిపుచ్చారు. మళ్ళీ ఆయనే సైన్యాలు అంత దగ్గరగా ఒకరికొకరుగా ఒకటు నిలబడి ఉన్నప్పుడు మళ్ళీమళ్ళీ ఇటువంటి సంఘటనలు జరగవచ్చునని అన్నారు.

ఈ రెండూ ఒకదానికొకటి పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. శ్రీ భుట్టో మొట్టమొదట చేసిన వ్యాఖ్యానాలు భారత్‌కు నిస్మయంతోకూడ సంతోషాన్ని కలిగించాయి. ఎందుకంటే శ్రీ భుట్టో తొలి వ్యాఖ్యానాలు పాకిస్తానీ యుద్ధ వీరుల ఉల్లంఘనలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వకూడదన్న భారతవిధానానికి అనుగుణంగా ఉన్నాయి. ఇటీవలి కాలంలో పాకిస్తానీలు అనేక ఉల్లంఘనలు జరిపారు. భారత్ ఇటువంటి విధానం అనుసరిస్తున్నందు వల్లనే పాకిస్తానీలు తిన్నగా నడుచుకోవాలని హెచ్చరిస్తూ రక్షణమంత్రి లోక్‌సభలో ప్రకటన చేసినప్పుడు రకరకాల అభిప్రాయాలువ్యాపించాయి. శ్రీ జగ్జీవన్‌రాం ప్రకటన సరి కయ్యాదికి రాలు దువ్వుతున్నట్టు ఉన్నదని, సంబంధాలను బాగుచేసుకోవడానికి అత్యుత్సుక స్థాయిలో కృషి జరుగుతూ ఉండగా భారతవైఖరి కటినంగా మారినట్టు అర్థంవస్తున్నదని పలువురు పార్లమెంటు సభ్యులు అభిప్రాయపడ్డారు. టిట్వాల్ రకం ఉల్లంఘనలు, అధినాయక సమావేశానికి, సైన్యాలకు సంబంధించిన వ్యవహారంతో ముడిపెట్టడానికి, సమితి పరిశీలకులను తెచ్చిపెట్టడానికి, శాంతిని నిలబెట్టడంలో భారత్‌కి గల ఉద్దేశాల వల్ల సమితిలో సందేహాలను వెలిబుచ్చడానికి పాకిస్తాను జరిపే ప్రయత్నాలకు నాంది అని భావిస్తున్న వారు కూడా లేకపోలేదు.

సమితి పరిశీలకులను ప్రవేశపెట్టడానికి జరిగే ప్రయత్నాలను తాను ప్రతిఘటిస్తానని భారత్ స్పష్టం చేసింది. ప్రస్తుతానికి యుద్ధవిరమణ ఉల్లంఘనలకు స్థానికంగానూ సత్వరపేష్టం ద్వారాను తక్షణం పరిష్కరించుకోవడానికి కృషి చేయడం భారత విధానంగా ఉన్నది. అధినాయక సమావేశం జరిగే అవకాశాలపై దెబ్బతీసే పనులను ఉద్దేశపూర్వకంగా ఎంతో పనులను చేయరాదన్న భావన విస్తృతమైనది ఇది అనుగుణంగా ఉన్నది. కాని శాంతి సంరక్షణలో పాకిస్తాను తన బాధ్యత నుండి తప్పుకుంటున్నదని భవిష్యత్తులో ఇంతకన్నా స్పష్టమైన నిదర్శనం కనబడితే ఈ విధానాన్నే అంటిపెట్టుకుని ఉంటారని చెప్పలేం. భారత్ అధినాయక సమావేశానికి ఇస్లామాబాదు బంగ్లాదేశ్‌ను గుర్తించాలని షరతు పెట్టలేదు. గుర్తింపు నివ్వడం అనే సమస్య ప్రాథమికంగా పాకిస్తాను, బంగ్లాదేశ్ సంబంధాలకు సంబంధించిన విషయం అన్నియుద్ధ కైదీల సమస్య, ఉపఖండానికి సంబంధించిన తరితిగర సమస్యల పరిష్కారానికి సంబంధించినంతవరకే భారత్‌కు దాని అవసరం అని అంతా అంగీకరించారు. పాకిస్తాను బంగ్లాదేశ్‌ల మధ్య యది పరిష్కారం ఎంత ప్రాధాన్యమైనదో, సుస్థిరమైన శాంతిస్థాపనకు అంత ముఖ్యమైన ద్వైపాక్షిక సమస్యలను గురించి చర్చించడానికి భారత్ సిద్ధంగా ఉన్నట్టు శ్రీ భుట్టోకు తెలియజేయబడింది. ఈ పరిస్థితులలో శాంతి సంధానానికి తాను ఎంత ఎక్కువ చొరవ తీసుకోగలదో అంత ఎక్కువ చొరవ తీసుకున్నట్టు భారత్ భావిస్తున్నది. ప్రతిస్పందన ప్రదర్శితే అందుకు శ్రీ భుట్టోయే పూర్తిగా బాధ్యులు అవుతారు.

* * *

కొత్తగా తలెత్తిన పరిణామంలోని శోచనీయమైన అంశం ఏమిటంటే, పాకిస్తానులో రాజకీయ రంగంలో వస్తున్న మార్పులకు భారత ప్రజలు సంతోషిస్తున్న సమయంలో ఈ పరిణామం వచ్చింది. శ్రీ భుట్టో, సైన్యం మధ్య ఎటువంటి సంబంధాలు ఉన్నాయో స్పష్టం కాలేదు. అయినప్పటికీ, ఇటీవలి సంఘటనలు సైనిక పరిపాలన నుండి ప్రజాస్వామ్యానికి మారడం—అది ఎంత అస్పష్టంగా ఉన్నప్పటికీ, ప్రారంభమైనట్టు సూచించాయి. కాని శ్రీ భుట్టో ఇటీవలి ప్రకటనలలో కొన్ని పాకిస్తాను తన యుద్ధ దోరణిని వదలివెయ్యబోతున్నట్టు అనిపిస్తున్నాయి. టిట్వాల్ ఉదంతాన్ని పాకిస్తానుకు తిరిగి ఆయుధాలు సమకూర్చుకోవాలని శ్రీ భుట్టో ప్రకటించిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని చూస్తే పాకిస్తాను వైఖరిలో మార్పేమీ రాలేదని, అధినాయక సమావేశాన్ని జరుపుకోవాలని శ్రీ భుట్టోకు నిజంగా లేదని ప్రజలు భావించడంలో తప్ప

FOOD CORPORATION OF INDIA

పెండిరు నోటిసు No. F.2(2)/72 LT

మద్రాసు పోర్టు నుండి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి సెంట్రల్ వేర్ హౌసింగు కార్పొరేషన్ గోడౌన్స్, క్రోంపేట ఉండుగల నిర్వహణలకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారిచే నిర్మానించబడిన రేవు నుండి రెండు యేళ్ళ కాలము అవరోధ్య మైన వగైరాలు రవాణా చేయుటకు, కంట్రాక్టర్లను నియమించబడునుగాను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి లిక్విడ్ బాయింట్ మేనేజర్ [పోర్టు ఆపరేషన్స్] నుండి వారు వారిచే నిర్ణీత ఫారములో నీటు చేసిన టెండర్లు దరఖాస్తులు పేరుపబడినవి. ఈ కంట్రాక్టు యొక్క టెండరు విలువ సుమారు రు. 3 లక్షలు [రూపాయలు మూడు లక్షలు].

ఈ కాంట్రాక్టుకు సంబంధించిన షరతులు మరియు నియమాలు గల టెండరు ఫారములు పొందగోరువారు జాయింటు మేనేజరు [పోర్టు ఆపరేషన్స్], ఎఫ్.సి.ఐ. 6, ఎస్ప్లనేడ్, మద్రాసు—1 వారి నుండి నెట్టు ఒకటికి రు. 15 [రూపాయలు పదిహేడు మాత్రం] లెక్కముగా లేక మనియార్డరుగా (తిరుగు జమరాయ) చెల్లించి పొందవచ్చును. సక్రమముగా భర్తీ చేసిన టెండర్లను, యిచ్చిన నిర్ణీత సమయానుగా రు. 3000 [మూడు వేల రూపాయల మాత్రం] స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా లేక దాని యితర సబ్సిడ్యరీ బ్యాంకు మీదుగా జాయింట్ మేనేజరు [పోర్టు ఆపరేషన్స్] వారికి చెల్లింపబడునట్లు డిమాండ్ డ్రాఫ్ట్ / డిపాజిట్—ఎట్—కాల్ రసీదు రూపములో జతపర్చి వారి ఆఫీసులకు లేక 29—5—1972 న. 12 గంటలకు మించకుండా చేరునట్లు పంపవలెను. టెండర్లు లేక 29—5—72 సా. 3 గంటలకు తెరువబడును.

విదేశములందు విద్యాభ్యాసము చేయుటకై షెడ్యూలు కులములు, షెడ్యూల్డు తెగలు, డీనోటిఫైడ్, నోమాడిక్, సెమీ నోమాడిక్ తెగల విద్యార్థులకు స్కాలరుషిప్పులు.

భారతీయ పౌరులుగా వుంటూ, షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు, డీనోటిఫైడ్, నోమాడిక్, మరియు సెమీనోమాడిక్ తెగలకు చెందిన అభ్యర్థులు విదేశములయిన పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువులకొరకై యుండేటా సభుత్వము మంజూరు చేయు స్కాలర్షిప్పులను పొందుటకై దరఖాస్తులు దాఖలు చేయగోరబడుచున్నారు. ఏ డీనోటిఫైడ్, నోమాడిక్, మరియు సెమీనోమాడిక్ తెగకు చెందిన అభ్యర్థుల తల్లిదండ్రులు / సంరక్షకుల నెలసరి ఆదాయము అభ్యర్థి ఆదాయంలోనూ చేరి రు. 1000 లకు మించకుండా యున్న యెడల, అట్టి అభ్యర్థులు మాత్రమే యీ స్కాలర్షిప్పులు పొందుటకు అర్హులు. 1972—73 లో యిట్టి క్యాటగిరీలకు ఒక్కొక్క దానికి కేటాయింపబడిన స్కాలర్షిప్పుల సంఖ్య యీ క్రింది విధముగా నుండగలవు:

షెడ్యూల్డు కులములు : నాలుగు, షెడ్యూల్డు తెగలు : నాలుగు, డీనోటిఫైడ్, నోమాడిక్, సెమీనోమాడిక్ తెగకు : ఒకటి.

సబ్సిడ్డు : ఇండియాలో తగిన వసతులు లభించబడనట్లే, పోస్ట్ గ్రాడ్యుయేట్, మరియు రిసర్చ్ సబ్జక్టులకు యీ వసతులు గలవు. ఇంజనీరింగ్, టెక్నాలజీ, మెడిసిన్, అగ్రికల్చర్, మరియు సైన్సు విద్యార్థులకు ప్రత్యేకత చూపబడును.

అర్హతలు : [i] ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీకి : బ్యాచులర్ డిగ్రీ లేక అంతకు సమానమైన అర్హత మరియు [ii] అర్ట్సు మరియు సైన్సు సబ్జక్టులకు: ఆయా సబ్జక్టులందు మాస్టర్ డిగ్రీ—పై రెండు గ్రూపుల సబ్జక్టులకు, షెడ్యూల్డు కులములకు, మరియు డీనోటిఫైడ్ నోమాడిక్, మరియు సెమీనోమాడిక్ తెగల అభ్యర్థులు మొదటితరగతి లేక 60% మార్కులు పొంది యుండవలెను. షెడ్యూల్డు తెగలఅభ్యర్థులు రెండవతరగతి లేక 50% మార్కులుపొంది యుండవలెను. [ii] మెడిసన్ / నర్సరీకి: బ్యాచులర్ డిగ్రీ మరియు హౌస్ సర్జన్‌గా 3 యేండ్ల అనుభవము కలిగియున్న ప్రాధాన్యత చూపబడును. మెడికల్ / డెంటల్ / ఇంజనీరింగ్ కాలేజీలలో పబ్లిక్ హెల్త్ లోపించు జూనియర్ టీచింగ్ స్టాఫ్‌కు ప్రాధాన్యత చూపబడును.

వయస్సు : 1972 అక్టోబరు 1 వ తేదినాటికి 35 యేండ్లకు మించి యుండరాదు. [చక్కని అర్హతలు గలవారి విషయములో వయోపరిమితి 3 యేండ్లవరకు సడలింపబడును.]

ఫారముల సప్లయికి దరఖాస్తులు అందుకొనబడు ఆఖరు తేదీ : 15 జూన్ 1972.

భర్తీ చేసిన దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేదీ : 30 జూలై 1972.

ఇదివరకే విదేశములందు విద్యనభ్యసిస్తున్న అభ్యర్థులు యీ స్కాలర్షిప్పులకు అర్హులుగారు.

ఇన్‌ఫర్మేషన్ సర్కులర్, నిర్ణీత దరఖాస్తు ఫారములు మరియు ఇతర వివరములకు [స్వంత అడ్రసుగల 23 సెం.మీ × 10 సెం.మీ. కవరు జతపర్చి] యీక్రిందివారికి వ్రాయండి.

మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ & సోషియల్ వెల్‌ఫేర్,
[డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియల్ వెల్‌ఫేర్], గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఎన్‌సిటి 2 సెక్షన్, రూమ్ నెం : 614, "ఎ" వింగ్, శాస్త్రిభవన్, న్యూఢిల్లీ—1.

davp 72/47

మైసూరు ఫారెస్టు డిపార్టుమెంటు. హున్సూరు డివిజన్, హున్సూరు

సంక్షిప్త అమ్మకపు నోటిఫికేషన్

No SAS—1—300/71—72 Dated 25—4—1972

ఈ క్రింద వివరింపబడిన షెడ్యూలందలి టెంబరు డిపోలలో వానికి యెదురుగా (ఆ దిగువ) తెలుపబడిన అన్ని రకముల మరియు పరిమాణముల కలపలో కొంతభాగము బహిరంగ వేలమునందు వానికి యెదురుగా తెలుపబడిన తేదీలలో డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరు లేక వారిచే అనుమతింపబడిన మరి మే యితర అధికారిచే గాని విక్రయింపబడునని తూనమ్మంది యెరుక విమిత్తం యీ ప్రకటన ద్వారా తెలుపడమైనది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరములుగల నోటిఫికేషన్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరు, హున్సూరు డివిజన్, హున్సూరు వారినుండి పనిదినములలో యేవాడైనను పొందవచ్చును.

షెడ్యూలు

వరుస నెం.	డిపోగల స్థలం	అమ్మకం తేదీ	అమ్మకమునకు గల పరిమాణం. రకము	పరిమాణం ఘ.మీ.లలో
1.	గవర్నమెంటు టింబరు డిపో, హున్సూరు.	29—5—72 నుండి 1—6—72 వరకు	బిటి	250.000 M3
			టేకు	2,000.000 M3
			హోన్నె	50.000 M3
			నంది	1,200.000 M3
			టేకుగడలు	1.500 నెంబర్లు
2.	గవర్నమెంటు టింబరు డిపో, కల్పెట్ట.	29—5—72 (మధ్యాహ్నం)	బిటి	80.000 M3
		2—6—72 నుండి	టేకు	1,000.000 M3
		5—6—72 వరకు	మద్ది	1,000.000 M3
			హెన్నె	600.000 M3
			నంది	15.000 M3
			జంగిల్‌వుడ్	600.000 M3
3.	సెంట్రల్ టింబరు డిపో, మతిగోడు. తితిమతి రేంజి.	6—6—72	అన్ని రకము లైన కలప	800.000 M3
			టేకు గడలు	5,000 నెంబర్లు
4.	సెంట్రల్ టింబరు డిపో, కొలంగోర్, కంపాల్ల రేంజి.	7—6—72	అన్ని రకము లైన కలప	1,000.000 M3
			టేకు గడలు	5,000 నెంబర్లు
5.	సగలోల్ (తాత్కాలికపు డిపో)	8—6—72	టేకు గడలు	5,000 నెంబర్లు
6.	గవర్నమెంటు ఆంపపు మిల్లులు, మూర్కల్.	9—6—72	అన్ని రకాలైన పరిమాణాలు	300.000 M3

1. పై వేలం పాటలన్నియు ప్రతిదినము ఉ. 10 గంటలకు ప్రారంభింపబడును.
2. వేలము అమ్మకములందు పాల్గొనుటకు ముందుగా ఎన్నెస్టు డిపాజిట్టు సొమ్ము క్రింద రు. 500 (అయిదు వందలు) చెల్లించవలెను.
3. ఏ డిపోలో వేలం జరిగి పాట మొత్తం ముగిసినదో, అందు పాట ముగియుటకు ముందుగానే పాట మొత్తమునందు నాలుగవ వంతు విలువ మరియు దానితోపాటు 3% వంతున అమ్మకపుపన్ను మరియు 2% వంతున సేల్సుటాక్సుపైన సొమ్ము చెల్లించవలెను. అట్లు చేయనంతట పాటదారులు వదరు లాట్లపైన తమకుగల హక్కు లన్నింటిని వదలుకొనవలెను. మరియు మొదటి పాటదారుని బాధ్యతపై వదరు లాట్లు మరల వేలంచేయబడి, యిందువలన ప్రభుత్వమునకు రాబడిన మ్మము యేదైన నిర్లక్ష్యంపబడినయెడల అట్టి లోటును చెల్లించవలసిన బాధ్యత వీరిపై వుండగలదు.
4. లోగడ అమ్మకముల తాలూకు బాకీదార్లు యీ పాటలలో పాల్గొనబడియేరు. బాకీదారుల నిల్వ లాట్లుపైన తెలిపియున్న 3 ప్రకారము బాకీదారుని బాధ్యతపై మరల విక్రయింపబడును.
5. పైన నిర్లక్ష్యంపబడిన పరిమాణములు సుమారైనవి. ఇది అధికంగా వుండవచ్చును లేదా తక్కువగా వుండవచ్చును.
6. ఇతర షరతు లన్నియు హామూలువే. వీనిని పని దినములలో యేవాడైనగాని డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరు, హున్సూరు డివిజన్, హున్సూరు వారి నుండి పొందవచ్చును.

హున్సూరు డివిజన్, హున్సూరు.

(ఎ. ఎస్. యెల్లప్పరెడ్డి), డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ కో—ఆపరేటివ్, అర్బన్ కో—ఆపరేటివ్ బ్యాంకుల ఫెడరేషన్ వారి ద్వితీయ పాలకవర్గ సమావేశం హైదరాబాద్‌లోని రాష్ట్ర సహకార యూనియన్ భవనంలో జరిగినప్పుడు తీసిన ఈ ఫోటోలో ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ రాలి శోభనాద్రి చౌదరి, రాష్ట్ర సహకార యూనియన్ అధ్యక్షులు శ్రీ గురవారెడ్డి, కార్యదర్శి శ్రీ అనంతరెడ్డి, జాయింటు రిజిస్ట్రార్ శ్రీ వజీరుద్దీన్, గుడివాడ బ్యాంకు కార్యదర్శి శ్రీ శాస్త్రి వున్నారు.

షాద్‌నగర్ తాలూకాలో లోకయాత్ర కార్యక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 15 : ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండల్‌వారి ఆధ్వర్యంలో సహ జూబ్లీనగర్ సర్వోదయ మండలి 'లోకయాత్ర' అనే కార్యక్రమాన్ని జూన్ మూడవ తేదీ నుండి పదిరోజులు నిర్వహిస్తారు. షాద్‌నగర్ తాలూకా గ్రామాలలో గ్రామ స్వరాజ్య నెలకొల్పడానికి ఈ కార్యక్రమం చేబూనారు.

ఒక గ్రామం నుండి ఇట్టుట ఇట్టుటగా సర్వోదయ కార్యకర్తలు, పాదయాత్రలో యితర గ్రామాలకు వెడతారు. వారితో ఎక్కువ మంది ప్రజలు పాల్గొంటారు. గ్రామ స్వరాజ్య సందేశాన్ని అందజేస్తారు. గ్రామ సభలు నిర్వహిస్తారు.

వివిధ రాష్ట్రాలలోని సర్వోదయ మండలుల అధ్యక్ష కార్యదర్శులు, సర్వ సేవాసంఘముల అధ్యక్ష కార్యదర్శులు ఈ లోకయాత్ర కార్యక్రమంలో పాల్గొంటారు.

—o:o—

వేరుశనగనూనె ధర తగ్గుదల: నువ్వులనూనె తేజీ

విజయవాడ, మే15: మార్కెట్‌లో వేరుసెనగ నూనె ధర ప్రస్తుతంగా పడిపోయింది. పోయినేడాది యీ సమయంలో వేరుసెనగ నూనె మంచి తేజీగా వున్నట్లు స్థానిక వ్యాపారులు చెబుతున్నారు.

పది కిలోల డబ్బా పోయినేడాది యీ సమయంలో 45 రూపాయలు దాకా పలికేది. అప్పుడు 36 రూపాయలు ప్రాంతంలో వున్నది. ఇది యిలా వుండగా నువ్వుల నూనె ధర పది కిలోల డబ్బాకి 5 నుంచి 6 రూపాయలు దాకా పెరిగిందని తెలుస్తోంది. వేరుసెనగ నూనె ధర పడిపోవటానికి నువ్వుల నూనెధర పెరగటానికి కేవలం ఆపకాయల కాలం మాత్రం కారణం కాదని చెప్పవచ్చును.

ఈ ఏడాది వేరుసెనగ పంట మంచి దిగుబడినిచ్చింది. నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద నీటి సప్లయి బాగున్న ఫలితంగా వేరుసెనగ పుష్కలమైంది.

ఆదోని, నంద్యాల, సరసారావుపేట, మార్కెట్ల, తెనాలిదాకా సరుకు బాగా వుండటం ఒకటి లోగడ కలకత్తా వైపు ఎగుమతి అయ్యేది. హైదరాబాదునుంచి యిప్పుడు యీ ఎగుమతికి వ్యాగన్ సప్లయిలు సరిగా లేక పోవటంతో ఆ ఎగుమతి లేకుండా పోయింది. అయితే విద్యుచ్ఛక్తి కొరతవలన మిల్లర్లు వాస్తవానికి తీసుకోవలసినంత సరుకు తీసుకోవటం లేదు. పూర్తిగా మిల్లర్లు నూనె తయారు చేసివల్లయితే ధర యింకా పడిపోవచ్చునని కూడా భావిస్తున్నారు.

(శ్రీ బొగ్గవరపు రాధాకృష్ణమూర్తి (ఆయిల్ మర్చంట్స్ సంఘం) యీ విషయంపై మరొక సంగతి కూడా చెప్పారు. మార్కెట్‌లో కొనుగోలు శక్తి కూడా తగ్గింది. నువ్వుల నూనె ధర పెచ్చు కావడానికి కారణం నాగపూర్ వైపునుంచి యిది కొంత ఎగుమతి అవుతున్నది. అదేరాయ రాలం గనుక రిటైల్ ధర నువ్వుల నూనెకు సహేయకారిగానే పెరిగింది అని చిల్లర వర్తకులు వినియోగదారులు భావిస్తున్నారు.

—o—

ఆంధ్రాష్ట్ర గ్రుడ్లు ఉత్పత్తి—ఎగుమతిదార్ల సంఘం

ఏలూరు, మే 15 : ఆంధ్రరాష్ట్ర గ్రుడ్లు ఉత్పత్తి ఎగుమతిదార్ల సంఘం సర్వసభ్య సమావేశం ఏలూరులో ఇటీవల సంఘాధ్యక్షులు శ్రీ ఆదిరెడ్డి అప్పారావు అధ్యక్షతను జరిగింది.

ఈ క్రింది కార్యవర్గమును ఎన్నుకున్నారు. శ్రీయుతులు ఆదిరెడ్డి అప్పారావు : అధ్యక్షులు, సుందర శ్రీరాములు : ఉపాధ్యక్షులు, సి. హెచ్. వి. బ్రహ్మం : ప్రధాన కార్యదర్శి, కొత్తపల్లి నారాయణరావు, సి. బంగారు రాజు: సహాయ కార్యదర్శులు. కార్యవర్గ సభ్యులుగా 15 మందిని ఎన్నుకున్నారు.

తూర్పుగోదావరిలో కుటుంబ నియంత్రణ

కాకినాడ, మే 15 : పండూరు, కరప, పామర్రు, కుందూరు, రాపల్లి, శంఖవరం, పిఠాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 1971—72 సంవత్సరంలో స్టర్లైజేషన్‌లు చాల తక్కువగా జరిగాయి.

ఈ మే, జూన్, జూలైలలో స్టర్లైజేషన్ కార్యక్రమం ఈ ఆరోగ్య కేంద్రాలలో భారీ ఎత్తున చేబూనుతారు. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరులు కుటుంబ నియంత్రణకు సంబంధించి ప్రత్యేక మాసాలుగా పరిగణిస్తారు. 1972—73 సంవత్సరానికి 31 వేల స్టర్లైజేషను శస్త్ర చికిత్సలు చేయదలచారు. జిల్లా వైద్య అధికారి డా. ఎస్. శ్రీరాములు వైద్య అధికారులతో సమావేశంలో పై విషయం తెలియజేశారు.

ఫీల్డు పబ్లిసిటీ శాఖ డైరెక్టరు శ్రీ రాఘవన్ సమావేశంలో ప్రసంగించారు.

డా. కె. వి. ఎల్. నరసింహం, వి. సూర్యనారాయణ, ఎన్. సుబ్బారావు వైద్య అధికారులు ప్రసంగించారు.

శ్రీ ఎస్. వి. అనంతాచార్యులు వందన సమర్పణ చేశారు.

—o:o—

చీరాల, మే 15 : చీరాల పురపాలక సంఘం వారు ఇటీవల అత్యవసర సమావేశం జరిపి అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య మృతిపట్ల సంతాప వ్యక్త పరచారు. సమావేశంవారు సంతాప తీర్మానం చేశారు. (స్వ వి)

ప్రతి జిల్లాలో నమూనా పట్టణం

బందరు మునిసిపల్ కమిషనర్ వివరణ

బందరు, మే 15: ప్రతి జిల్లాలోను ఒక పట్టణాన్ని అందునా జిల్లా ప్రధాన కేంద్రంగా ఉన్న పట్టణాన్ని నమూనా పట్టణంగా ప్రభుత్వం రూపొందించాలని బందరు మునిసిపల్ కమిషనర్ శ్రీ ఇ. రామచంద్రన్ ఇక్కడ పేర్కొన్నారు. ఖర్చుపెట్టిన మొత్తాన్ని సులువరి వాయిదాలలో మునిసిపాల్టీ నుండి వసూలు చేసుకోవచ్చునన్నారు. మునిసిపాల్టీలకు, పంచాయితీ సమితులకు, జిల్లాపరిషత్‌లకు సర్వగల విధేయతా పైఖరిని అలవాటు చేసారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం లక్షలాది రూపాయలు సంజారు చేస్తున్నదన్నారు.

స్థానిక గోటిక్లబ్‌వారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు.

అధ్యక్షుడు శ్రీ లాడేపల్లి బసవయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ పి. చలపతి రావు ముఖ్య అతిథి శ్రీ రామచంద్రన్‌ను పరిచయం చేశారు.

బందరు పురపాలక సంఘానికి వచ్చే 27 లక్షల రూపాయల రాబడిలో రు 21 లక్షలు జీతాల క్రింద, రు 5 లక్షలు మంచినీటిచెట్ల వగైరా నిర్వహణ కింద వెచ్చిస్తున్నారన్నారు.

విద్యకు మునిసిపాల్టీకి పూర్తి గ్రాంటు ఇస్తే మరి అయిదు లక్షలు మిగుల్చుకొనవచ్చునన్నారు.

29 లక్షల రూపాయిల వ్యయంతో మంచి నీటి సరఫరా సౌకర్యం మెరుగు పరచ దలచామన్నారు. మూడు వోవర్ హెడ్ టాంకులు త్వరలో నిర్మిస్తారన్నారు. బందరు పట్టణ పౌకర్యం మెరుగుదల అన్న అంశంపై ఆయన ప్రసంగించారు. శ్రీ పి. హెచ్. నాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు. (స్వ. వి)

మాతృభాషలో చూపగలిగిన సాగసులు ఇతరభాషలలో అసాధ్యం

వరంగల్లులో శ్రీ విశ్వనాథ ఉద్ఘాటన

వరంగల్లు, మే 15 : సంస్కృత విజ్ఞాన వర్ధనీ పరిషత్తు ఆధ్వర్యమున జరిగిన సభలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణ తాము సంస్కృతములో రచించిన "గుప్త పాశుపతము" అన్న నాటకాన్ని వివరిస్తూ కొంత చదివి వినిపించారు. ఈ సభకు శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రఘునాథాచార్యులవారు అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు సభను ప్రారంభిస్తూ సంస్కృతంలో రసులు చేసే విద్యాయిలు దేశం మొత్తంమీద నానాటికి తగ్గిపోతున్నారని క్రమంగా ఈ సంస్కృత భాష ప్రజలకు చాలా దూరమైపోతున్నదని చెప్పారు. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ తెలుగు భాషలో అద్భుతమయిన మహా కవి యని, ఆయన అఖిల భారత ప్రతిష్ఠ సాంపాదించ మనంతరికి ఎంతో గౌరవ కారణమని ప్రశంసించారు.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ కూడా సంస్కృతంలోనే తమ ఉపన్యాసాన్ని మొదలు పెట్టారు. సంస్కృత భాష మహనీయమైనదని తెలుగులోముఖ్యమైన శక్తిని వివరించారు. మీరంతా ఏదో వింతమాట వచ్చారు. మేమిలా మాట్లాడితే మీలో చాలా మందికి నిరాశ కల్గుతుంది. నిత్యము అలవాటు లేక పోయినా నేను సంస్కృతంలో మాట్లాడగలను. అది పెద్ద విషయంకాదు. కాని నా మాతృ భాషలో నేను సాగిస్తున్నన్ని వయగులు, నేను చూపించగల్గినన్ని సొగసులు ఆ భాషలో పోలేవు. ఆ భాషలో చూపలేను. వ్రాయటం వేరు, మాట్లాడటం వేరు. అందుకని ఈ సంస్కృత నాటకాన్ని చదివి వినిపించుతూ మీతో నేను తెలుగులోనే మాట్లాడతాను అని శ్రీ విశ్వనాథ 'గుప్త పాశుపత' నాటకం ప్రథమాంకం పూర్తిగాను, చదివి వ్యాఖ్యానం చేశారు.

ఈ నాటకం వ్రాయటానికి కారణాలు వివరించారు. మహాభారత కథలో వేద వ్యాసమహర్షి ఎన్నో రహస్యాలను ఇమిడించారు. కొన్నింటిని కనిపెట్టయము వారు పనికట్టి 'ఆంధ్ర మహాభారతంలో ఏదో చేయవలసిన పని చేశారు. చాలామంది నన్నడిగారు. 'నీవు మహాభారతం ఎందుకు వ్రాయలేదు" అని, "రామాయణమే ఎందుకు వ్రాశావని". కవిత్రయము వారి కంటే భారతాన్ని ఇంకా బాగా చెప్పాలని నాకు అనిపించలేదు. తెలుగులో చాలా రామాయణాలున్నవి. దేనిని చూచినా ఇంతకంటే బాగా చెప్పినచో బాగుండునని ఒక ప్రేరణ నాకు కలిగింది. భారతాన్ని గురించి కూడా ఆ విధంగానే ఆలోచించాను. నాకు కొన్ని రహస్యాలు తెలిసినవి. అందులో 'పాశుపతము' ఒకటి. దాన్ని చుట్టూ నాటకం అల్లితే నేను మహాభారతం వ్రాసినట్లే అని ఈ నాటకాన్ని వ్రాశాను. రహస్యం ఏమిటంటే పాశుపతాస్త్రం అర్జునుడు చేస్తున్నప్పుడే అర్జునుడు సాధించాడు. యుద్ధం సన్నద్ధంగేగాని సంపాదించింది. యుద్ధం వచ్చినది. ఆయన ఆయా అస్త్రాన్ని ఉపయోగించలేదు. పదునెనిమిది రోజుల యుద్ధం దాదాపు సమాప్తమయి పోయిన తరువాత అశ్వత్థామపీద ప్రయోగించాడు. ఈ కథ వెనుక చాలా రహస్యాలున్నాయి.

శ్రీమాన్ ఆచార్యులవారు తమ ఉపన్యాసాన్ని సంస్కృతంలోనే సాగిస్తూ శ్రీ విశ్వనాథ శారద సంస్కృతంలో, తెలుగులో వలెనే "దివ్యస్మార్తి"గా తెలుగులు చిమ్ముతున్నదని, నాటకం అంతా వింటేగాని, లేక శ్రద్ధగా చదివితేగాని, అందలి గుణ దోషాలను పూర్తిగా గ్రహించడం పడదన్నారు.

శ్రీమాన్ శ్రీ భాష్యం విజయసారథి వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

—:o:—

ఇచ్ఛాపురం, మే 15: ఇచ్ఛాపురం సమితి బొద్దపాలి గ్రామంలో కలరావల్ల ముగ్గురు మరణించారు. శాపవ సభ్యుడు శ్రీ యు. రంగబాబు సమితి అధ్యక్షులు శ్రీ కీర్తిచంద్ర దేవ్‌లు, బి. డి. ఒ. శ్రీ ఎస్. ప్రభాకరరావు డాక్టరు రామేశ్వరరావు వారి సిబ్బందితో కలసి హుటాహుటిని అగ్రహానికి వెళ్ళారు. ముందు జాగ్రత్త చర్యలను తీసుకున్నారు. పరిస్థితి అదుపులోకి వచ్చింది.

వినిమయ సహకార సంస్థల ప్రయోజనాలు

ప్రజలకు బాగా నచ్చచెప్పాలని

కేంద్ర మంత్రి ఫక్రుద్దీన్ హితవు

సిద్దిపేట, మే 15 : వినిమయ సహకార సంస్థలలో చేరుటవలన లాభాలను ప్రజలకు తెలియజెప్పవలసిన అవసరం ఎంతో గలదని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ పేర్కొన్నారు. సిద్దిపేట నొక్కి వక్కాణించారు.

వినిమయ సహకార సంస్థల జాతీయ సమావేశాలలో శ్రీ అహ్మద్ అధ్యక్షోపన్యాసం యిస్తూ ప్రాథమిక దశలో ప్రజలవ్యయంనుండి సహకారం పొందినప్పటికీ సహకారసంస్థల స్వయంశక్తితోనే బలపడవలసి వుంటుందని స్పష్టం చేశారు.

సమస్యలు సడలటం ద్వారాను సభ్యులకు విశదీకరణ కార్యక్రమాలు, సంస్థల కార్యకలాపాలలో సభ్యుల సంబంధం కలిగించటం ద్వారాను ప్రజలలో సహకార సంస్థలను గురించి ఎక్కువ ప్రచారం చేయటం జరగాలి. సహకారసంస్థలుతమవేననిసిబ్బంది అనుకొనేటు చేయటానికి పటిష్టమైన నిర్వాహక వర్గం వుండాలి. సిబ్బంది ఎన్నికలోను వారికి శిక్షణ యివ్వటంలోనూ అమిత శ్రద్ధ చూపాలి. కూడా కేంద్రమంత్రి అన్నారు.

వినిమయసంస్థల దుకాణాలలో కొనుగోలు దారుల సభ్య సంఖ్యదగా ప్రవర్తించాలన్న జంశానికి సిబ్బంది అత్యధిక ప్రాధాన్యత యివ్వాలని కూడా ఆయన సలహా యిచ్చారు.

—o:o—

కర్నూలుజిల్లా ప్రాథమిక ఉపాధ్యాయ మండలి

కర్నూలు, మే 15 : కర్నూలుజిల్లా ప్రాథమికోపాధ్యాయ మండలి సమావేశం అధ్యక్షులు శ్రీ కె. కర్రెన్న అధ్యక్షతన కర్నూలులో జరిగింది. సమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్రీ టి. నాగన్న కార్యదర్శి నివేదికతో పాటు ఆర్థిక నివేదికను కూడా సమర్పించారు. కార్యదర్శి నివేదిక సభ్యుల చర్చల అనంతరము ఆమోదించారు.

ఈ సమావేశానికి రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ ఎల్. ఎల్లారెడ్డి హాజరైనారు. శ్రీ ఎల్. ఎల్లారెడ్డి అధ్యర్యాన జిల్లా కార్యవర్గము ఏకగ్రీవంగా ఎన్నికైంది.

అధ్యక్షులు : శ్రీ టి. నాగన్న, ఉపాధ్యక్షులు : శ్రీ ఎస్. ఇబ్రహింపాషా, టి. విజయ్య, జి. రాజబిఖామణి.

ప్రధాన కార్యదర్శి : శ్రీ కె. కర్రెన్న.

కార్యదర్శులు : శ్రీయుతులు జి. గోవిందప్ప, డి. వి. నరసింహులు, డి. అబ్దుల్ అజీజ్.

కార్యనిర్వాహక సభ్యులు : శ్రీయుతులు ఎస్. వోబన్న, కె. నరసింహులు, ఎస్. తిమ్మన్న, ఆర్. రాముడు, ఎన్. అబ్దుల్ నమ్మద్, ఎస్. సిరాజ్‌అహ్మద్, ఎస్. రత్నస్వామి, జి. హనుమంతప్ప, ఎం. తిమ్మప్ప, శ్రీమతి ఇందిరమ్మ.

జిల్లా ప్రాథమికోపాధ్యాయ నూతన కార్యవర్గం శ్రీ టి. నాగన్న అధ్యక్షతన సమావేశమైనారు. అధ్యక్షులయిన శ్రీ టి. నాగన్న తన విరాళంగా రు. 1116 లు చెల్లించినందుకు జిల్లా సంఘం వారిని అభినందించింది.

విజయవాడలో మే 15, 16, 17, 18 తేదీలలో జరుగు విద్య, వైజ్ఞానిక సమావేశాలలో ఎక్కువమంది ఉపాధ్యాయులు పాలొ నునట్లు కృషి చేయాలన్నారు.

—:o:—

బావుల మరమ్మతు కార్యక్రమం

నూజివీడు సమితి అధ్యక్షుని విజ్ఞప్తి

నూజివీడు, మే 15: నూజివీడు గ్రామంలో జరిగిన భానిప్రమారంలో మృతుల సంఖ్య 25 వరకు ఉండవచ్చునని భావిస్తున్నారని, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలని సమితి అధ్యక్షులు శ్రీ చెరుకూరి కుటుంబరావు కృష్ణాజిల్లాకలెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

బావిపూడికను తీసివేసే కార్యక్రమము సత్వరం సాగించాలని తమములను వెలికి తీయడానికి అవసరమైన ఉత్తర్వులు యివ్వాలని కూడా ఆయన కోరారు.

మరొక బావి మంచినీటి సౌకర్యం కోసం త్రవ్వాలని కోరారు. శిథిలావస్థలో నున్నబావుల మరమ్మతు చేయించాలని కోరారు.

—:o:—

కాకినాడలో లియోక్లబ్

కాకినాడ, మే 15 : లైన్సు క్లబ్ విభాగంగా యిక్కడ లియోక్లబ్‌కు ప్రారంభోత్సవం జరిగింది. క్లబ్ సభ్యులు నాయకత్వ లక్షణాల సంపాదించుకోవాలని, అవకాశాలు వినియోగించుకోవాలనిలైన్సుడిస్ట్రిక్ట్ గవర్నర్ శ్రీ ఎం. ఆర్. శ్రీపాదరావువెప్పారు.

శ్రీ నాళం అనిల్‌కుమార్ అధ్యక్షులుగాను, శ్రీ రవీంద్రనాథ్ ఉపాధ్యక్షులుగాను, శ్రీ పి. రామచంద్రరావు కార్యదర్శిగాను, శ్రీ ఎస్. వరప్రేమ్ కోశాధికారిగాను ఎన్నికయ్యారు. ఉత్సవ సభకు శ్రీ సి. హెచ్. వి. శ్రీరాములు అధ్యక్షత వహించారు.

నిధి మూలు ఉద్యమ సందర్శంగా ఎక్కువమూలుచేసిన ఆంధ్ర బ్యాంకు రీజనల్ మేనేజర్ శ్రీ కె. కుటుంబరావుకు బహుమతిని అందచేశారు.

ఉద్యోగుల సమితిలో రూ64,000 బకాయిల చెల్లింపు

ఉయ్యూరు, మే 15 : ఉయ్యూరు పంచాయితీ సమితిలో పని చేయుచున్న ప్రాథమికోపాధ్యాయులకు 1966వ సంవత్సరం నుండి రావలసిన వివిధ బిల్లుల క్రింద నున్న బకాయిలు రూ. 64,000 చెల్లించబడినవి. సమితి అధ్యక్షులు శ్రీ కారాని రామమోహనరావు వివిధ పాటశాలలు దర్శించి ఉపాధ్యాయుల కష్టములు గుర్తించి వారికి రావలసిన వివిధ బకాయిలు చెల్లించుటకు ఏర్పాటుచేసిన ఫలితంగా రూ మొత్తం చెల్లించబడినది.

SIKKIM GOVERNMENT LOTTERY

3 వ డ్రా (తేది 18 జూన్ 1972)

1 వ బహుమతి (రెండు) రు. 50,000 ఒకటికి

2 వ బహుమతి (రెండు) రు. 5,000 ఒకటికి

మొత్తము బహుమతులు: 11014

ప్రతి 100 టిక్కెట్ల బ్లాకునకు అపూర్వ కానుక

(ఇప్పటివరకు యే స్టేట్ లాటరీ చరిత్రయందు లేని గొప్ప

N. B. C. TAPER ROLLER BEARINGS



భారత దేశములో ప్రథమముగా అమెరికావారి పర్యవేక్షణలో తయారు కాబడిన శ్రేష్ఠమైన బేరింగులు.

Distributors
ESWAR AGENCIES
Stockists
THE ESWAR TRADINGCo
Convent Street, Vijayawada-1

రాజస్థాన్‌లో సర్వోదయ నాయకుని నిరవధిక నిరాహార దీక్ష

మద్యపాన నిషేధం విస్తరణపై బర్కతుల్లాఖాన్ జయ్‌ప్రకాశ్ చర్చలు విఫలమైన ఫలితం

జైపూర్, మే 15 : సర్వోదయ నాయకుడు శ్రీ గోకుల్‌భట్ రేపటి నుంచి నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించబోతున్నట్లు ఇప్పుడు సర్వోదయ కార్యాలయం ప్రకటించింది.

మొన్నటిదాకా రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ బర్కతుల్లాఖాన్‌కు, శ్రీ జయప్రకాశ్ నారాయణ్, డాక్టర్ సుశీలానయ్యర్, శ్రీ గోకుల్‌భాయ్‌భట్‌కు మద్య నిషేధ సంబంధ సమస్యలు విషయం కావడం వల్ల శ్రీ భట్ నిరాహార దీక్షను ప్రారంభిస్తున్నట్లు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నందున, మద్య నిషేధాన్ని మరి కొన్ని ప్రాంతాలలో అమలు చేయడం ప్రస్తుతం సాధ్యంకాదని, అందువల్ల తమ నిర్ణయాన్ని పునరాలోచించుకోవలసిందనీ ఆయనకు రాజస్థాన్ ఆర్థిక మంత్రి శ్రీ పందర్‌మాల్ విన్నవించారు.

ఈ ఏడాది ఎప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా మద్య నిషేధాన్ని అమలు చేయాలని పూర్వప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సమ్మతించి వుండవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ భట్ ఈ నెల 8వతేది నుంచి నిరవధిక నిరాహారదీక్షను ప్రారంభించనున్నారు. కాని శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ సలహాపై ఆయన తమ దీక్షను వారం రోజుల పాటు వాయిదా వేసికొన్నారు.

పూర్వప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేసే పరిస్థితిలో లేకపోతే, మద్య నిషేధాన్ని మరి కొన్ని ప్రాంతాలలో అమలు చేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ బర్కతుల్లాఖాన్ కూడా శ్రీ జయప్రకాశ్ కోరారు.

మద్య నిషేధం ద్వారా వచ్చే నష్టంలో 50 శాతాన్ని 1968 నుంచి జిల్లాపాటు భరించడానికి కేంద్రం అంగీకరించింది. శ్రీ బర్కతుల్లాఖాన్ ప్రధానిని, ఆర్థిక మంత్రిని కలసికొని, కేంద్రం ఇస్తానన్న వ్యవధిలో నాలుగేళ్లు అయిపోయినందున ఇక ఒక్క ఏడాది మాత్రం తమకా సౌకర్యం కలిగించగలవన్నారు. ఈ విషయంలో ఇంకా సహాయం చేయాలనుకుంటే, కేంద్రమంత్రివర్గం ప్రణాళికా సంఘం ఆ నిర్ణయం తీసుకోవలసివుంది.

తమ రాష్ట్ర ప్రభుత్వ పవర్‌డ్రాప్ట్—ఎప్రిల్ 29 నాటికి రు 99.80 కోట్లు అనీ, మే 1 నుంచి పవర్‌డ్రాప్ట్ సౌకర్యం ఉండదనీ కూడా రాజస్థాన్ ఆర్థిక మంత్రి చెప్పారు.

—:o:—

భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య సంబంధాలు

విచ్ఛిత్తికి బంగ్లాలోని స్వార్థపరుల యత్నం

ఢాకా, మే 15 : బంగ్లాదేశ్‌లోని మితవాదులు, తీవ్ర అతివాదులు, స్వార్థపరులు చేతులు కలిపి భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య సత్సంబంధాలలో గండి కొట్టడానికి ప్రయత్నిస్తున్నారని పి. టి. ఐ. ప్రత్యేక విలేఖరి మధుభట్టాచార్య వ్రాస్తున్నారు.

బంగ్లా ప్రభుత్వం చేపడుతున్న అభ్యుదయకర సంస్కరణల వల్ల తమ ఆర్థిక ప్రయోజనాలకు దెబ్బ తగులుతుందని స్వార్థపర వర్గాలవారు భావిస్తున్నారు.

స్వాతంత్ర్య సమరంలో ఏకాకిగా ఉన్న తీవ్ర అతివాదులు ప్రభుత్వాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారు.

భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య ఇటీవల ఒప్పందాన్ని ఆధారంగా చేసుకుని రెండు దేశాల మధ్య గల సత్సంబంధాలను విచ్ఛిన్నం చేసేందుకు మితవాద, తీవ్ర అతివాద శక్తులు కుమ్మక్కు అవుతున్నవి.

ఈ పరిణామాన్ని గుర్తించిన ప్రధాని ముజిబుర్ రెహమాన్ ఈ వర్గాలను గట్టిగా హెచ్చరించారు.

బంగ్లాదేశ్ నుంచి అనేక వస్తువులు భారత్‌కు దొంగ రవాణా అవుతున్నవని వీరు గగ్గోలు పెడుతున్నారు. కాని సరిహద్దులలో భారత ప్రభుత్వము 390 చోట్ల చెక్ పోస్టులు నెలకొల్పింది.

బంగ్లాదేశ్ నుంచి చేపలు పెద్ద ఎత్తున పశ్చిమ బెంగాల్‌కు దొంగ రవాణా అవుతున్నవని భారత వ్యతిరేక శక్తులు తీవ్రంగా ప్రచారం చేస్తున్నవి.

భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారమే చేపల రవాణా జరుగుతున్నది.

బంగ్లాదేశ్ ప్రజలకు చేపలు ప్రధాన ఆహారమని, పైగా ప్రస్తుతం ఆహార కొరత ఉన్నందున చేపలను భారత్‌కు రవాణా చేయడం పొరపాటని కొంతమంది అభిప్రాయపడ్డారు.

—:o:—

న్యూఢిల్లీ, మే 15 : హర్యానా సుధిని రాజ్యసభకు జరిగే ఉప ఎన్నికలో శ్రీ భోలా వత్సాన్‌శాస్త్రి కొత్త కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయం జరిగింది.

ముస్లిం ధర్మశాస్త్ర సవరణ తగదు

ముస్లిం లీగ్ కార్యవర్గం తీర్మానం

మద్రాసు, మే 15 : ముస్లిం ధర్మశాస్త్రాన్ని సవరించాలన్నదాలోచన ఉన్నట్లు వెలువడిన వార్తలు పట్ల భారత ముస్లింలీగ్ కార్యవర్గం ఆందోళనను వ్యక్తం చేసింది.

ముస్లిం ధర్మశాస్త్రం తమ మతంలో అంతర్భాగమనీ రాజ్యాంగం మతస్వేచ్ఛకు హామీ యిస్తున్నదనీ లీగ్ కార్యవర్గం విన్న ఇక్కడ ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నది. కురాన్, సున్నాలోలలో బోధించిన ముస్లింలు ఎంతమాత్రం సహించరని తెలిపారు.

దేశపౌరులకందరికీ ఒకేవిధమైన సివిల్ కోడ్‌కు సంబంధించిన రాజ్యాంగం 44వ అధికరణను ముస్లింలకు ఇతర మైనారిటీ వర్గాలకు సంతృప్తి కలిగించే రీతిని సవరించాలని కోరారు.

ఆలీగఢ్ ముస్లిం విశ్వ విద్యాలయం బిల్లును పార్లమెంటు ముందుకు తీసుకు రావడంలో జరుగుతున్న జాప్యంపట్ల కార్యవర్గం సంతాపాన్ని వ్యక్తం చేసింది. రాజ్యాంగం 30 (1) అధికరణ క్రింద ఈ విశ్వ విద్యాలయాన్ని ముస్లిం మైనారిటీ సంస్థగా ప్రకటించాలని, ఈ బిల్లును పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే ఆమోదించాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

హిందూమహా సముద్రంలో రష్యన్ నౌకల ఉనికి

తమకు అనుమతి లేదని ముజీబ్ వెల్లడి

న్యూయార్క్, మే 15 : హిందూమహా సముద్రంలో నౌకలు ఉంచడానికి రష్యా తమ అనుమతి కోరినట్లు వచ్చిన వార్తలను బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ నిరాకరించారు.

అమెరికా బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, బంగ్లాదేశ్ రేవులను మరమ్మత్తు చేయడానికి మాత్రమే రష్యాకు కాంట్రాక్టు ఇచ్చామని, అయితే తప్ప తమ భూభాగంలోగాని, ప్రాదేశిక జలాలలోగాని ఇతరులు ఉండడానికి అనుమతించే పట్టు లేదని అంతేకాక హిందూమహా సముద్ర ప్రాంతంలో నౌకలు ఉండడానికి రష్యా తమ అనుమతి కోరినదనే ప్రశ్న ఉదయించలేదని స్పష్టం చేశారు.

విలేఖరి : విక్సన్ గురించి మీ అభిప్రాయమేమిటి ?

ముజిబ్ : నేను చెప్పేదేమీ లేదు. బంగ్లాదేశ్‌ను అమెరికా గుర్తించనందుకు సంతోషిస్తున్నాము. ఈ విషయంలో నిక్సన్ జాగు చేసి ఉండవచ్చు. కాని కొంతమంది నాయకులు, ప్రజలు మమ్మల్ని బలపరచిన విషయం నాకు తెలుసు.

షరతులు లేకుండా సహాయం చేస్తే తీసుకొనడానికి తమకు అభ్యంతరములేదని మరొక ప్రశ్నకు ఆయన సమాధానంగా చెప్పారు.

మైసూరులో 4 లక్షల ఎకరాల మిగులు భూమి

10 ఎకరాల పరిమితి అమలు అనంతరం

న్యూఢిల్లీ, మే 15 : తమ రాష్ట్రములో కమతాలకు కొత్త పరిమితులను అమలు చేసినప్పుడు, భూములు లేని పేద వారికి పంచడానికి సుమారు దాదాపు లక్షల ఎకరాల మిగులు భూమి ఉండగలదని అంచనా వేసినట్లు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ చెప్పారు. తమ రాష్ట్రములో 10 ఎకరాలు గరిష్ఠ పరిమితి రాగలదని కూడా చెప్పారు.

రాష్ట్రంలో గల 8 లక్షల మంది భూములు లేని పేదవారిలో ఒక వర్గానికి ప్రయోజనం చేకూరడమే గాక, ప్రస్తుతం సాగు చేస్తున్న కౌలుదార్లు 25 లక్షల ఎకరాలకు యజమానులు కాగలరన్నారు. కమతాలను చిన్న చిన్నవిగా విడగొట్టకుండా కూడా తగు చర్యలను తీసుకోగలమన్నారు.

తమ రాష్ట్రంలో పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితిని రు. 2 లక్షలుగా నిర్ణయించవచ్చునన్నారు.

—:o:—

జమ్ము, మే 15 : శ్రీ మీర్జా అఫజల్ బేగ్, (నిషేధంలో వున్న ప్లెబిసైట్ ఫ్రంట్ వ్యవస్థాపకుడు) శ్రీనగర్ వెడుతూ ఇక్కడికి వచ్చారు. ఆయన రాష్ట్రంలో ప్రవేశించకుండా రాష్ట్ర ప్రభుత్వం గతంలో విధించిన ఆంక్షలను తొలగించింది.

రాష్ట్రంలో హరిజనులకు 50 వేల ఇళ్లు ఆగస్టు 15 నాటికి తయారీ

మంత్రి మండలి కృష్ణారావు వెల్లడి

(స్వకీయ విలేఖరి)

వరంగల్, మే 15 : జీవిత భీమా సంస్థ మంచి ఆర్థిక సహాయంతో మన రాష్ట్రంలో హరిజనులకు ఏకైక వేల గృహాలను ప్రభుత్వం నిర్మిస్తున్నదనీ, నిర్మాణంలో ఉన్న హరిజన కాలనీలన్నీ ఆగస్టు 15 నాటికి పూర్తి కాగలవనీ, వాటిని హరిజనులకు కేటాయించడం జరుగుతుందనీ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ మంజూరి వెంకటకృష్ణారావు చెప్పారు.

పరకాల తాలూకాలోని తూర్పూరు హరిజన కాలనీకి శ్రీ కృష్ణారావు నిన్న ఉదయం ప్రారంభోత్సవం చేస్తూ తెలంగాణాలో హరిజనులకు 4500 గృహాలను కేటాయించిన మొదటి జిల్లా వరంగల్ అన్నారు.

హరిజనుల, ఇతర పౌరులందరి ఉపయోగపడే జనప్రయోజనాలు అభివృద్ధికి ప్రభుత్వం రాష్ట్రంలో సుమారు 12 లక్షల ఎకరాల బంజరు భూములను పంచివున్నారు. హరిజనులకివ్వగా మిగిలిన భూములను కొన్ని ప్రాంతాలలో అమ్మివేశారనీ, అందువల్ల హరిజనుల సొంతంగా సాగుచేసి తమ జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని అన్నారు. హరిజనులకు వ్యక్తిగత పట్టాలు యివ్వడం కన్నా వారిలో సహకార సాగును ఏర్పాటు చేయవలసినారు.

సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ శ్రీ కె. వేణుగోపాల్ ఈ సభకు అధ్యక్షత వహించారు.

తొలుత తహసీల్దార్ శ్రీ కె. మాధవరావు స్వాగతం చెప్పుతూ, ఈ కాలనీలో నీటి ఎద్దడి ఎక్కువగా వున్నదనీ, గృహాల నిర్మాణానికి కొన్ని మైళ్ళదూరం నుంచి నీరు తేవలసి వచ్చిందనీ ఈ జిల్లాకు వచ్చే ఏడు ఎక్కువ గృహాలను కేటాయించవలసిందనీ కోరారు.

డాక్టర్. ఎ. ఎస్. మూర్తి, సమితి అధ్యక్షులు శ్రీ సుంకరి మోహన్‌రెడ్డి, శాసన సభ్యులు శ్రీ పి. భర్మారెడ్డి కూడా మాట్లాడారు.

చినపరిమి సర్‌పంచ్ హత్య

తెనాలి, మే 15: తెనాలి పంచాయితీ సమితికి చెందిన చినపరిమి పంచాయితీ సర్పంచ్ శ్రీ అప్పుతుపూడి రెడ్డిని మే మొదటి తేదీన మధ్యాహ్నం 2 గంటల వేళ చినపరిమి గ్రామస్థులు బరిసెలు, ఇనుపఖడ్గాలు రాడ్డులతో దాడిచేసారు. అకస్మాత్తుగా ఆయన పై బడి కొట్టినందున బలమైన గాయములు తగిలి నాయని తెలుస్తున్నది. వెంటనే జనరల్ ఆసుపత్రిలో ప్రథమ చికిత్సను చేయించిన అనంతరం గుంటూరు జనరల్ ఆసుపత్రిలో చేర్చారు. కాని అదేరోజు మరణించారు. యీ సంబంధంలో అయిదుగురిని తెనాలి పోలీసువారు అరెస్టు చేసి రిమాండులో వుంచారు. (స్వసి)

—:o:—

చుండ్రుపాడు పాఠశాల భవన ప్రారంభోత్సవం

ఏలూరు, మే 15 : నందిగామ సమితి చుండ్రుపాడు పశ్చిమాంధ్ర పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవం ఈ నెల 18 ఉదయం 9 గంటలకు విద్యామంత్రి శ్రీ భట్టంశ్రీరామమూర్తి గారిచేతులమీదుగా జరుగనున్నది. సభాధ్యక్షుడు : శ్రీ సమంత సాగేశ్వరరావు (ఎం. ఎల్. ఏ.), అధ్యక్షులు. శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావు (సమితి అధ్యక్షులు.)

—:o:—

కొచ్చిన్, మే 15 : కేరళలో నిరవిధిగా సమ్మెలు కొనసాగుతున్నవి. అధిక వర్షాల వల్ల ఇరువురు మృతి చెందినట్లు తెలిసింది. పెక్కు బడిసెలు కూడా దెబ్బతిన్నవి.

మీపాప దయిష్టుకి ప్రమాదం

గర్భవతి అయిన తల్లి పప్పు అన్నం తోపాటు సమృద్ధిగా ఆకుకూరలు తినకపోతే కలగబోయే కుమారుడు బుద్ధిబలము దేహబలము వేనివాడగా పెరగబిడ్డు

గర్భవతిగావున్న సమయంలో తల్లి తన ఖర్చులో అశ్రద్ధ వహించడానికి వీలులేదు. ఆమె తినే ఆహారం మంచిదే అయినా మాత్రా శిశువుకు అది చాలదు. ఆమె గర్భంలోవున్న శిశువు దేహానికి మనస్సుకి బలమిచ్చే బలవర్ధక పదార్థాలుగల ఆహారం ఆమెకు ఎంతో అవసరం. ఈ బలవర్ధక పదార్థాలు వేటిలో లభిస్తాయి?

ఆధునిక విజ్ఞానం ఈప్రశ్నకి పరియైన సమాధానమిచ్చింది. 'ఆకు కూరలు!' ఎంతో చవుక. ఎప్పుడు కావల్సినా దొరుకుతాయి. వీటిలో దేహానికి పుష్టి, బలము కల్గచేసే విటమిన్లు, లోహములు చాలా వున్నాయి. తల్లికి కలగబోయే శిశువుకి కావల్సిన బలవర్ధక ఆహార అవసరానికి ఆకుకూరలు అధికంగా వాడకమే మార్గం.

అందుచేత గర్భిణీ స్త్రీ, ఆమె తినే పప్పు అన్నంతోపాటు ఆకు కూరలు సమృద్ధిగా తినాలి. ఈ కాస్త పనిచేస్తే మీ కుమారుడు యావజ్జీవం బలహీనుడుగా వుండకుండా ఆరోగ్యవంతుడుగా పెరగగలడు.

స్త్రీ గర్భవతిగావున్నప్పుడు సమృద్ధిగా ఆకుకూరలు తింటే ఆమెకు, పుట్టబోయే పసిబిడ్డకు అయుఆరోగ్యాలు లభిస్తాయి.

CARE-305/71-AGIL-TEL-(1)

ఇంకో బిడ్డ కావాలనుకొనే ముందు ఆలోచించండి



ఇప్పుడున్న బిడ్డ సంరక్షణ గురించి శ్రద్ధ వహించరా?

జీవితంలో ఆడుగుపెడుతున్న బాబుకు అన్ని సదుపాయాలు కలుగజేయండి. బాబుకు మీరు యివ్వదలచుకునే పన్నీ అందేలా చూడండి. కాని, యింతలోకే మరో బిడ్డ కలిగితే అవన్నీ సాధ్యం కాకపోవచ్చు. అలా జరక్కుండా చూడలేరా?

ప్రపంచమంతటా లక్షలాది దంపతులు సరిగ్గా అదే చేస్తున్నారు. అన్ని విధాల సంసిద్ధులయేవరకు, మరో బిడ్డ కలుగకుండా వాయిదా వేసుకొంటున్నారు. మీరు కూడా నిరోధ్ సహాయంతో వారివలె చేసుకోవచ్చు. పురుషులు వుపయోగించే ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సంతాన నిరోధక రబ్బరు తొడుగు యిది. కుటుంబ నియంత్రణలో నిరోధ్ ఎంతో సురక్షితమైన, సులువయిన సాధనం—తరతరాలుగా విశ్వాసపాత్రమైనది. అందువల్ల, మీరుకూడా నిరోధ్‌ను వుపయోగించకూడదూ?

అన్నిచోట్ల 15 పైసల స్వల్పధరకే 3 తొడుగులు లభ్యమౌతున్నాయి. ప్రభుత్వ సహాయంద్వారా దీని ధర తక్కువగా వుంచబడింది.

ఇంకో బిడ్డ కావాలనుకొనేవరకూ.
నిరోధ్ వాడండి.
లక్షలాది ప్రజలు కోరుతున్న సురక్షితమైన, సులువైన సంతాన నిరోధక తొడుగు.
చిల్లర కొట్లు, కిరాణ దుకాణాలు, మందుల షాపులు, పిల్లి కొట్లు—ఈ అన్నిచోట్ల నిరోధ్ అమ్మబడుతుంది.

dayp 71/460

'దొరాహా సెక్స్ చిత్రం కదా!
ఇంతమంది స్త్రీలు వచ్చారు ఏమిటి ?'
'దొరాహా కేవలం సెక్స్ చిత్రమే కాదు!
మనాలి అందమైన యువతీ యువకులు చూచి తిరగవలసిన చిత్రం! అందుకే స్త్రీలు కూడా వస్తున్నారు!!....'

ఆరోగ్యంగా వుండేందుకుమార్గదర్శకులు
డా॥ రాయ్ (Govt. Regd.)
సెక్స్ స్పెషలిస్ట్
(గుప్త రోగ నివారణనిపుణులు) సంప్రదించు వేళలు: ఉ.8-1, సా.4-9.30
రాయ్ మెడికల్ హాల్
ఆలంకార్‌టాకీస్ ఎదుట, విజయవాడ-3
ఫోన్ : 74658

నేడే చూడండి!
మొదటి 3 రోజులలో
విజయవాడ....ఈ ప్రతి 70 ఎం. ఎం. (సి) లో— రు. 20,000/—
సైజాన్ .... పరివారములో రు. 12,000/— వసూలు చేసి క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తున్న చిత్రం.
రాజమండ్రి ... జయశ్రీ
భీమవరం ..శ్రీనివాస్



దస్తక్
A DASTAK
19—5—72 ఉదయం ఆటల
గుంటూరు—రంగమహల్
గుడ్‌సీన్ ఏజన్సీస్ విడుదల

ఏవేశ్వరం వెళ్ళినా..శనేశ్వరం తప్పలేదన్నట్లు చంద్రుమండలానికి పోయినా..అక్కడా ఒక కాఫీ హోటల్, సెలూను, పోలీసు స్టేషనూ ఉంటాయి!



సాంఘిక చిత్ర చరిత్రలో అపూర్వ కథా చిత్రం!

నేడే చూడండి!
అంతంలేని ఆస్తిపాస్తులు ఉన్నా- నా అన్నవారు 'నాన్న' అనేవారు లేక నరకయాతనతో నలిగిపోయిన ఒక మంచిమనిషి గాథ!

మాధవీ ఆర్ట్‌ప్రొడక్షన్స్
వంశోద్ధారకుడు
నిర్మాత: A.S.R. అంజనేయులు
దర్శకత్వం: P. సాంబశివరావు
లక్ష్మీ ఫిలిం



CMVS-30-203 TEL

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad.
Phone: Vijayawada 75667 & 75226